నేటి దినపత్రిక

# సూర్య

18వ వసంతంలోకి

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు

బుధవారం | 13 నవంబర్ 2024 | పేజీలు 8


## అసోసియేట్ డీన్ ప్రొ॥ బాలసుబ్రమణియన్‌కు ఉత్తమ అవార్డు

### సీఎం చంద్రబాబు చేతుల మీదుగా అందుకున్న వైనం




**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** ముత్తుకూరు మండలంలోని మత్స్య కళాశాలకు చెందిన అసోసియేట్ డీన్ ప్రొఫెసర్ బాలసుబ్రమణియన్‌కు రాష్ట్ర ప్రభుత్వం ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును అందజేసింది. రాష్ట్రస్థాయిలో 2024 సంవత్సరం సంబంధించి ఉత్తమ ఉపాధ్యాయులను ఎంపిక చేయగా ఆంధ్రప్రదేశ్ ఫిషరీస్ యూనివర్సిటీ నుంచి ఉత్తమ ఉపాధ్యాయులుగా ఆయనను ప్రభుత్వం ఎంపిక చేసింది. ఈ నేపథ్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదగా రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ బాబు సమక్షంలో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయనను విశ్వవిద్యాలయం అధికారులు అభినందించారు. అదేవిధంగా మొదటిసారి ఆంధ్రప్రదేశ్ ఫిషరీస్ యూనివర్సిటీకి ఈ అవార్డు రావడం పట్ల ఉపాధ్యాయులు, విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు.

### పలు ప్రాంతాలను పరిశీలించిన

## ట్రైనీ ఐఏఎస్‌లు



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** అర్బన్ ఫీల్డ్ విజిట్ రెండు రోజుల శిక్షణా తరగతులలో భాగంగా మంగళవారం శిక్షణలో ఉన్న ఐఏఎస్‌లు నగరంలోని పలు ప్రాంతాలలోని పారిశుద్ధ్య నిర్వహణను పరిశీలిం చారు. అదేవిధంగా భక్తవత్సల నగర్‌లో మున్సిపల్ హైస్కూల్ విద్యాబో ధన విధానాన్ని టీచర్ల ద్వారా తెలుసుకొన్నారు. అనంతరం జాకీర్ హుస్సేన్ నగర్ మురికివాడలో నివసించే ప్రజల జీవన విధానాన్ని, స్వచ్ఛ భారత్ మిషన్ గురించి నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ వైఓ నందన్ వారికి తెలియజేసారు. కార్యక్రమంలో టీపీఆర్వో బాలకృష్ణ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## వానొచ్చె.. రైతు మురిసె !

**రాపూరు, మేజర్‌న్యూస్ :**

గత 20 రోజులుగా వాన కోసం ఎదురు చూస్తున్న రైతాంగానికి వరుణుడు సోమవారం అర్ధరాత్రి నుంచి కణికరించడంతో ఆనందం వ్యక్తం చేస్తున్నారు. బంగాళాఖాతంలో ఏర్పడ్డ ఉపరితల ఆవర్తనం ప్రభావంతో కురుస్తున్న వర్షాలకు మెట్ట ప్రాంతమైన రాపూరు మండలంలోని రైతులు మరీ ముఖ్యంగా మినుము సాగు చేసిన రైతులు సంతోషపడుతున్నారు. ఎంతో వ్యయ ప్రయాసలకోర్చి మినుము సాగు చేసిన రైతులు గత కొద్ది రోజులుగా వరుణుడు మొఖం చాటేయడంతో పెట్టిన పెట్టుబడులు నేలపాలవుతాయేమోనని ఆందోళన చెందారు. దుక్కికి విత్తనాలు, ఎరువులు, పొలం చుట్టూ కంచెకి సుమారు ఎకరాకు 8 నుంచి 10 వేల దాకా ఖర్చు చేశారు. గత 20 రోజులుగా వర్షం లేకపోవడంతో మొలకెత్తిన విత్తనాలు రెండు నుంచి నాలుగు ఆకుల దశలో ఉండిపోయాయి. పైరులో పెరుగుదల లోపించి ఎండుముఖం పడుతున్న దశలో వర్షాలు రావడంతో రైతుల్లో కొత్త ఆశలు చిగురించాయి.

### పెరిగిన సాగు ఖర్చులు.. తగ్గిన విస్తీర్ణం

గతంతో పోల్చితే మినుముకు సాగు వ్యయం పెరగడం, బహిరంగ మార్కెట్‌లో డిమాండ్ తగ్గడం, ప్రభుత్వం నుంచి తగిన మద్దతు ధర లభించకపోవడం, సకాలంలో వానలు పడకపోవడం వంటి కారణాల వల్ల మండలంలో 150కి పైగా ఎకరాలలో సాగు చేసే మినుము పంట ఈ ఏడాది 80 ఎకరాలకి పడిపోయింది. అది కూడా కొన్ని గ్రామాల్లోనే సాగు చేయడం, మినుము పైరుపై రైతులకున్న అనాశక్తతని తెలియజేస్తుంది.

### కొందరికి మోదం..
### మరి కొందరికి ఖేదం !




ఒకవైపు ఇప్పుడు కురుస్తున్న వర్షాలకు కొంత మందికి మోదం ఇస్తుండగా.. మరి కొందరికి బాధని మిగిల్చింది. పొలం దుక్కి దున్నడంలో ఆలస్యం చేసిన రైతులు మళ్లీ వర్షం పడకపోవడంతో దుక్కి దున్ని అలాగే వదిలేశారు. ఇప్పుడు విత్తనాలు చల్లినా.. అదును దాటిపోవడంతో దిగుబడి తగ్గిపోవడం, చీడ పీడలు కూడా ఎక్కువగా వచ్చే అవకాశం ఉండటంతో ఎటూ పాలుపోక మదనపడుతున్నారు. మరికొందరు వరి నారు మళ్లు పోసుకున్నారు. వారికి మొలక సరిగా రాదేమోననే బెంగ పట్టుకొని ఉంది.

### బెల్ట్ షాపులను

## పూర్తిగా నిర్మూలిస్తాం

### ఎమ్మార్పీ కంటే ఎక్కువ అమ్మితే చర్యలు తప్పవు

### ఎక్సైజ్ ప్రొహిబిషన్ డీసీ శ్రీనివాసరావు హెచ్చరిక



**నెల్లూరు క్రైం, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వ నిబంధనల మేరకు జిల్లాలో మద్యం అమ్మకాలు జరుగుతున్నాయని, నిబంధనలు పాటించని షాపుల యజమానులపై చర్యలు తీసుకుంటామని ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ డిప్యూటీ కమిషనర్ శ్రీనివాసరావు హెచ్చరించారు. మంగళవారం ఎక్సైజ్ కార్యాలయంలో ఆయన జిల్లాలోని ఎక్సైజ్ సీఐలతో సమీక్ష సమావేశం నిర్వహించి పలు ఆదేశాలు జారీ చేశారు. ఎక్సైజ్ శాఖ నిబంధనల ప్రకారం ఉదయం 10 గంటల నుండి రాత్రి 10 గంటల వరకు మాత్రమే షాపులు తెరవాలని సూచించారు. జిల్లాలో పూర్తిగా బెల్ట్ షాపులను నిర్మూలిస్తామని తెలిపారు. అలాగే నాటుసారా తయారీ, అక్రమ రవాణాను అడ్డుకట్ట వేస్తామని తెలిపారు. కల్లు షాపులపై నిరంతరం తనిఖీలు ఉంటాయన్నారు. కళాశాలలో గంజాయి, డ్రగ్స్‌పై అవగాహన సదస్సులు ఏర్పాటు చేస్తామని చెప్పారు. కార్యక్రమంలో ఎక్సైజ్ సూపరిం

## వర్ష ప్రభావిత ప్రాంతాల్లో యుద్ధ ప్రాతిపదికన చర్యలకు సిద్ధం

### కమిషనర్ సూర్యతేజ



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో రానున్న వర్షాలకు వరద ప్రభావానికి లోనయ్యే వివిధ ప్రాంతాల్లో యుద్ధ ప్రాతిపదికన చర్యలను చేపట్టేందుకు సంసిద్ధంగా ఉండాలని నగరపాలక సంస్థ కమిషనర్ సూర్యతేజ అధికారులను ఆదేశించారు. మాగుంట లే అవుట్ అండర్ బ్రిడ్జ్, రామలింగాపురం, బాక్స్ బ్రిడ్జి పంప్ హౌస్ తదితర ప్రాంతాలను ఇంజనీరింగ్ విభాగం అధికారులతో కలిసి కమిషనర్ మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. వర్షపు నీటి ప్రవాహం జనావాసాల్లో ఆగిపోకుండా ఎప్పటికప్పుడు డ్రైను కాలువల్లో పూడికతీత పనులను చేపట్టాలని సూచించారు. నగర వ్యాప్తంగా ప్రధాన మార్గాలు, అండర్ గ్రౌండ్ బ్రిడ్జిల వద్ద వర్షపు నీరు నిల్వ ఉండకుండా ఎప్పటికప్పుడు వర్షపు నీరు తోడివేయాలని కమిషనర్ తెలిపారు. భారీ వర్షాల ప్రభావానికి గురయ్యే అన్ని డివిజనుల్లో ప్రజాజీవనానికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని కమిషనర్ సూచించారు. కార్యక్రమంలో ఈఈలు శేషగిరిరావు, రాహంతూ జాని, డిఈఈ ప్రసాద్, అమెనిటీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## ఎస్టీ వర్గీకరణ యానాది కార్పొరేషన్‌పైనే

# మహా కూటమి పోరాటం

### యానాది సంఘాల మహాకూటమి రాష్ట్ర అధ్యక్షులు బాపట్ల వెంకటపతి యానాది

**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** ఎస్టీ వర్గీకరణ సాధించి 12 లక్షల మంది యానాది జాతి బిడ్డల కళ్ళల్లో వెలుగులు నింపాలనదే యానాది సంఘాల మహాకూటమి యొక్క ఆకాంక్షని యానాది సంఘాల మహాకూటమి రాష్ట్ర అధ్యక్షులు బాపట్ల వెంకటపతి యానాది తెలియజేశారు. ఒంగోలు లో సోమవారం జరిగిన మాదిగల ఆత్మయ గౌరవ సభలో ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగను మర్యాదపూర్వకంగా కలిసి వారిని దృశ్యాలువతో సత్కరించిన ఆయన మాట్లాడుతూ గత30 సంవత్సరాల సుదీర్ఘ పోరాటమే నేడు ఎస్సీ వర్గీకరణ కల లక్షల మంది మాదిగ బిడ్డల కలలు సాకారం చేయాలన్న మీ కల నెరవేరిందన్నరు. అదేబాటలో నేడు యానాది సంఘాల మహా కూటమి తమ జాతి బిడ్డలకు విద్య వైద్యం ఆర్థిక సామాజిక రాజకీయ రంగాలలో వెనకబడిపోయిన జాతిని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకుని వెళ్లేందుకు మహాకూటమి ఈ రాష్ట్రంలో అగ్రభాగాన నిలిచి ప్రయాణం చేయబోతుందని అన్నారు. అదేవిధంగా ఎస్సీ వర్గీకరణతో పాటుగా ఎస్టీ వర్గీకరణ పైన కూడా మీ గొంతుక వేదికల ద్వారా పత్రికల ద్వారా మీడియా ద్వారా వినిపించాలని మందకృష్ణ మాదిగను కోరినందన



వారు స్పందించి మాదిగల గొంతుకనైన నేను నేటి నుండి యానాదుల గొంతుకనై మీకోసం గళం ఇప్పుతానని మీయొక్క యానాది జాతి మీకు అన్ని విధాల అండగా ఉంటానని హామీ ఇచ్చిన మందకృష్ణ మాదిగ అన్నకు యానాది సంఘాల మహా కూటమి ద్వారా కృతజ్ఞతలు తెలియజేశారు. యానాది డెవలప్మెంట్ కార్పొరేషన్, ఎస్‌టి వర్గీకరణ సాధించి యానాది జాతి భవితకు పునాది వేయడమే యానాది సంఘాల మహాకూటమి యొక్క అంతిమ లక్ష్యమని యానాది సంఘాల మహాకూటమి రాష్ట్ర అధ్యక్షులు బాపట్ల వెంకటపతి యానాది ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. గిరిజన ఉప కులాలలో అతి తక్కువ ఉన్న రెండు మూడు ఉప కులాలు మాత్రమే రాజ్యాంగంలో పొందుపరిచిన గిరిజన సంక్షేమ పాలాలు అనుభవిస్తున్నాయని అత్యధిక శాతం జనాభా కలిగిన యానాదులు అన్ని రకాలుగా పూర్తిగా వెనుకబడిపోయారని వీటన్నిటిని సాధించుకోవాలంటే మనందరం కలిసి ఐకమత్యంతో ఉద్యమించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కార్యక్రమంలో యానాది సంఘాల మహాకూటమి రాష్ట్ర ఉపాధ్యక్షులు రాపూరి శ్రీనివాసులు, రాష్ట్ర కోశాధికారి చలంచర్ల ప్రసాద్, మహా కూటమి రాష్ట్ర ఉపాధ్యక్షులు జయంపు కనకయ్య, మహాకూటమి రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు ఇండ్ల సుజాత, రాష్ట్ర మహిళ ఆర్గనైజన్ సెక్రెటరీ చేవూరి వెంకట రమణ, నెల్లూరు జిల్లా కోశాధికారి కత్తి బాలకోటయ్య, ప్రకాశం జిల్లా ప్రధాన కార్యదర్శి ఇండ్ల దుర్గా శ్రీనివాస్, మిరియాల నారాయణ, అధ్యక్షులు మానికల గోపాల కృష్ణ, గిరిజన యువత చేవూరి శ్రీనివాస్ మూర్తి నెల్లూరు జిల్లా అధ్యక్షులు ఏకుల సుధీర్ బాబు నెల్లూరు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఇండ్ల సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# డీఎస్సీ పరీక్షలకు ఉచిత శిక్షణ

**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన తరగతుల సంక్షేమశాఖ ఆదేశాల మేరకు డియస్సి (సెకండ్ గ్రేడ్ టీచర్స్) పరీక్షలకు ఉచిత శిక్షణ ఇచ్చుటకు ఆసక్తిగల అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ఏపీబీసీ డైరెక్టర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాకు చెందిన నిరుద్యోగ బిసి, ఎస్సీ, ఎస్టీ, ఇ.బి.సి, అభ్యర్థులు వారి కుటుంబ వార్షిక ఆదాయం రు.1,00,000/- లలోపు కలిగి ఉండి టి.టి.సి, టెట్ అర్హత కలిగిన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలి. ఉచిత శిక్షణ తరగతుల కోసం దరఖాస్తు చేసుకొన్న అభ్యర్థులను మెరిట్ ప్రాతిపదికన ఎంపిక చేయబడును. మొత్తం 100 మంది అభ్యర్థులను ఎంపిక చేయబడును. శిక్షణా కాలం 60 రోజులు ఎంపిక కాబడిన అభ్యర్థులకు స్టడీ మెటీరియల్ మరియు స్టైయిఫండ్ ఇవ్వడం జరుగుతుంది. ఆసక్తికలిగిన అభ్యర్థులు తమ బయోడేటతో పాటు యస్.యస్.సి. ఇంటర్, టిటిసి మార్కులతో పాటు టెట్ జాబితా నకళ్ళ, కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు, ఆధార్ కార్డు పాన్ కార్డ్, బ్యాంకు అకౌంట్ పాస్ బుక్, నకళ్లు, రెండు పాస్ పోర్ట్ సైజు ఫోటోలుతో సంచాలకులు, ఏపీబీసీ, స్టడీసర్కిల్, ఆర్‌టిసి పక్కన, యష్ పార్క్ హోటల్ ఎదురుగా, సోదన్ నగర్ రోడ్డు, సోమశేఖరపురం, నెల్లూరు జిల్లా వారి కార్యాలయానికి వచ్చి ధరఖాస్తులను పూరించి అందజేయాలన్నారు. దరఖాస్తులను సమర్పించుటకు చివరి తేది ఈనెల 14 తేదీలోపు వచ్చిన ధరఖాస్తులు స్వీకరిస్తామన్నారు. ఇతర వివరాలకు 9381554779, 9390239588 సంప్రదించాలన్నారు.

**CHANGE OF NAME**

I, SINGARAJU SRIVIDYA(Old Name) resident of D.No. 28-4-247, Prasanthi Nagar, Behind Old N D R Godowns, Mypadu Road, Nellore, SPSR Nellore Dt.(A.P) do hereby change my name as **AKILI SRIVIDHYA W/o AKILI VENKATA LAKSHMI SATISH** (New Name)

**CHANGE OF NAME**

I, KONATALAPALLI NAGHAMANI W/o KONATALAPALLI RAMA SUBBAIAH (Old Name) bearing Passport No. M4837776 resident of D.No. 5-17, Prakash Nagar, Stonehouse Peta, Nellore, SPSR Nellore Dt. (A.P) do hereby change my name as **KONATHALAPALLI NAGAMANI W/o KONATHALAPALLI RAMA SUBBAIAH** (New Name).

# భార్యను హత్య చేసిన భర్త



**బోగోలు, మేజర్‌న్యూస్ :**

బోగోలు మండలం విశ్వధరాపేటలో మంగళవారం సాయంత్రం వివాహిత హత్యకు గురైంది. ఈ ఘటనపై పోలీసులకు సమాచారం అందడంతో ఘటన స్థలానికి చేరుకున్న కావలి డీఎస్పీ శ్రీధర్ బిట్ర గుంట ఎస్సై బోజ్యనాయక్ మృతదేహాన్ని పరిశీలించి హత్య ఘటనపై కుటుంబ సభ్యులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. వివాహేతర సంబంధం నెపంతో భర్త క్షణికావేశంలో హత్యకు పాల్పడినట్లు పోలీసులు అంచనాకు వచ్చారు. ఈ మేరకు నిందితుడి కోసం పోలీసులు గాలిస్తు న్నట్లు తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం కావలి ఏరియా ఆసుపత్రికి తరలిస్తున్నట్లు పేర్కొన్నారు.

## అభివృద్ధిపై శిక్షణా కార్యక్రమం




**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** స్థానిక స్త్రీశక్తి భవనంలో మంగళవారం గ్రామ పంచాయతీ, మండల అభివృద్ధి ప్రణాళికలపై ప్రజాప్రతినిధులు, పంచాయతీ కార్యదర్శులు, మండలస్థాయి అధికారులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇన్చార్జి ఎంపీడీవో అప్పాజీ మాట్లాడుతూ.. మండలంలోని 17 పంచాయతీల అభివృద్ధికి తీసుకోవాల్సిన ప్రణాళికలపై ప్రజాప్రతినిధులకు శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. తొలుత మహ్మాతా గాంధీ, బీఆర్ అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ మోడి రామాంజనేయులు, సర్పంచులు సయ్యద్ గౌస్‌మొహిద్దీన్, పావులూరి సామ్రాజ్యం, వెంకట స్వామి, తిరపతయ్య, ఎంపీటీసీలు పెదమస్తానీ, కాకు విజయమ్మ, పలు శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సిమెంట్ రోడ్డు నిర్మాణ పనులు పరిశీలన



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** మండలంలోని కొండాయపాళెం మాసాయిపేట గ్రామంలో జరుగతున్న సిమెంట్ రోడ్డు నిర్మాణ పనులను మంగళవారం పంచాయతీరాజ్ డీఈ సీహెచ్ మణికుమార్ పరిశీలించారు. సిమెంట్ రోడ్ల నిర్మాణాల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించడంతోపాటు వీలైనంత త్వరగా పూర్తి చేయాలని సంబంధిత గుత్తేదారులకు సూచించారు. కార్యక్రమంలో ఏఈ శ్రీనివాసరాజు, టీడీపీ నాయకుడు తుమ్మల కిరణ్, సిబ్బంది. తదితరులు పాల్గొన్నారు.

## దేశానికి వ్యవసాయం వెన్నెముక




**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** దేశానికి వ్యవసాయం వెన్నెముకలాంటిందని మేకపాటి గౌతంరెడ్డి ప్రభుత్వ వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ జీ.కృష్ణారెడ్డి పేర్కొన్నారు. మంగళవారం కళాశాలలో ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆదేశాల మేరకు దీక్షారంభ-2024 కార్యక్రమాన్ని జ్యోతిప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. దేశ భవిష్యత్తును మార్చేది విద్యార్థులేనన్నారు. సామాజికంగా, మానసికంగా వారు అభివృద్ధి చెందాలన్నారు. కోవిడ్ సమయంలో అన్నిరంగాలు మూతపడినా.. వ్యవసాయ రంగం మాత్రం మూతపడలేదన్నారు. రైతులు కష్టపడి దేశానికి ఆహారం అందించడంలో తోడ్పాటునందించారు. కార్యక్రమంలో ఆధ్యాపకులు టి.గోపికృష్ణ, రఘునాథ్ రెడ్డి, జి.రమేష్, శోభ, అశోక్, హరీష్, క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

**CHANGE OF NAME**

I, CHAMPALAL PRAKASH S/o GEWARCHAND CHAMPALAL (Old Name) bearing Passport No. H5332939 resident of D.No. 14-308, Kapu Street, Near Gowani Cut Pieces, Nellore, SPSR Nellore Dt.(A.P) do hereby change my name as **PRAKASH S/o CHAMPALAL GOWANI** (New Name)

**CHANGE OF NAME**

I, DARSHAN (Old name) Bearing Passport No. L9555327 resident of D.No. 14-73, Mandapala Street, Nellore, SPSR Nellore Dt. (A.P) do hereby change my name as **DARSHAN JAIN S/o BHARATH KUMAR JAIN** (New Name)

# గండూరు పల్లిలో పొలం పిలుస్తోంది కార్యక్రమం




**రాపూరు, మేజర్‌న్యూస్ :** గండూరుపల్లి గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా మంగళవారం రైతులకు జిల్లా వనరుల కేంద్రం నెల్లూరు వారు సమగ్ర ఎరువుల యాజమాన్యం పై శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. రైతులు పంటలు లేని సమయంలో తప్పనిసరిగా భూసార పరీక్షలు చేయించుకోవాలని, భూసార పరీక్ష ఫలితాల ఆధారంగా ఎరువులు వాడుకుంటే అధిక దిగుబడులు సాధించి ఖర్చులు తగ్గించుకోవచ్చని తెలియజేశారు. సేంద్రియ ఎరువులు వాడనందున మన పొలంలోని నేల జీవం కోల్పోయి క్రమేణా పంట ఉత్పాదక శక్తి క్షీణిస్తుందని, క్రమేపీ రసాయనిక ఎరువుల మోతాదు పెంచవలసి వస్తుందని. కాలక్రమేణా, సూక్ష్మపోషకాల లోపాలు అధికమవుతాయని. దీనితో దిగుబడి తగ్గి ఖర్చు అధికమవుతుందని చెప్పారు. నెల్లూరులోని జీవ నియంత్రణ ప్రయోగశాలలో, ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం, తిరుపతిలో లభించే జీవన ఎరువులు వాడుకొని రసాయన ఎరువుల మోతాదు 25శాతం వరకు తగ్గించుకోవాలని వివరించారు. సమగ్ర పోషక యాజమాన్యంలో భాగంగా సూక్ష్మ పోషకాల ప్రాముఖ్యతను వివరిస్తూ రసాయన ఎరువుల వాడకం వల్ల జరిగే అనర్థాలను తెలియజేశారు. అధిక మోతాదులో రసాయన ఎరువులను కుమ్మరించటం వల్ల భూభౌతిక స్థితి దెబ్బతిని నేల సారం క్షీణిస్తుందని. భూమిలో రసాయన ఎరువులు ముఖ్యంగా భాస్వరం నిల్వలు పెరిగిపోయి మొక్కల్లో సూక్ష్మ పోషక లోపాలు కనిపిస్తున్నాయని చెప్పారు. కాంప్లెక్స్ ఎరువుల్లోని భాస్వరం మొక్కలకు 20 శాతం అందితే మిగిలిన 80 శాతం భూమిలో పేరుకుపోతుందని. ఈ భాస్వరం నిల్వలను ఇలాగే వదిలేస్తే పంటల మనుగడ ప్రశ్నార్థకంగా మారే అవకాశం ఉందని, ఈ నిల్వలను జీవన ఎరువుల ద్వారా కరిగించి పైర్లకు అందేలా చేయవచ్చని, ఈ నిల్వలను పంటలకు ఉపయోగించుకోగలిగితే రైతులకు పెట్టుబడి ఖర్చు తగ్గడంతోపాటు నేల మళ్లీ అధిక భాస్వరం లేకుండా ఆరోగ్యవంతంగా మారుతుందని, నేలలో పేరుకుపోయిన భాస్వరాన్ని కరిగించేందుకు జీవన ఎరువులు ఉపయోగడపడతాయని, ఈ జీవన ఎరువుల్లో పీఎస్‌బీ అనే సూక్ష్మజీవులు ఉంటాయని, ఈ జీవన ఎరువులను వాడడంతో భూమిలోని భాస్వరం కరిగి పంటలకు అందుతుందని, దీంతో జీవన ఎరువులు వాడడం ద్వారా 10 నుంచి 25శాతం కాంప్లెక్స్ ఎరువుల వినియోగాన్ని తగ్గించవచ్చన్నారు.ఆ మేరకు రైతుకు పెట్టుబడి ఖర్చులు కూడా తగ్గుతాయని, ఎకరానికి 500 మిల్లీ లీటర్ల ద్రవరూప జీవన ఎరువును (పీఎస్‌బీ) 50 నుంచి 100 కిలోల మట్టిలేక ఇసుకలో కలిపి ఆ మిశ్రమాన్ని ఆఖరు దుక్కిలో వెదజల్లాల్సి ఉంటుందన్నారు. జీవన ఎరువుల వినియోగం ద్వారా కాంప్లెక్స్ వినియోగం తగ్గించి పెట్టుబడులు ఆదా చేసుకోని దిగుబడులు 10 నుంచి 20శాతం వరకు పెరిగే అవకాశం ఉందని వివరించారు. ఈ కార్యక్రమంకు వ్యవసాయ అధికారి గీతా కుమారి, రాపూరు మండల వ్యవసాయ అధికారి సోమసుందర్, ఏఈఓ శ్రీకాంత్, వీఏఏ అనిత గ్రామరైతులు పాల్గొన్నారు.

**వీఎస్‌యూకి ఎన్‌ఐఆర్‌ఎఫ్ ర్యాంకింగ్స్..**

# పొందేందుకు నిపుణుల కమిటీ సందర్శన



**వెంకటాచలం, మేజర్‌న్యూస్ :** విక్రమ సింహపురి విశ్వవిద్యాలయం నాణ్యత, ర్యాంకింగ్స్‌ను మెరుగుపరచడం కోసం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉన్నత విద్యామండలి నిపుణుల కమిటీని ఏర్పాటు చేసింది. ఈ కమిటీ విశ్వవిద్యాలయం స్థితిని ఎన్‌ఐఆర్ యఫ్ పారామితుల ప్రకారం సమీక్షించి, 2027 నాటికి ఎన్‌ఐఆర్‌ఎఫ్ ర్యాంకింగ్స్‌లో టాప్ 100లోకి చేరే వ్యూహాలను రూపొందించడానికి సిఫార్సులు అందించేందుకు నియమితమైంది. ఈ సందర్భంలో నిపుణుల కమిటీ 12వ తేదీన విశ్వవిద్యాలయాన్ని సందర్శించి, ఎన్‌ఐఆర్‌ఎఫ్ పారామితుల అనుసారం బలం, బలహీనతలు, అవకాశాలు మరియు సవాళ్లను సమీక్షించింది. ఈ సమీక్షలో, నిపుణుల కమిటీ సభ్యుల్లో ఒకరైన డా.రాజశేఖర్ బెల్లంకొండ మాట్లాడుతూ.. ప్రైవేట్ విశ్వవిద్యాలయాలతో పోటీపడుతూ.. విశ్వవిద్యాలయాన్ని టాప్ 100లో నిలుపుకోవడం అవసరమని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో, పరిశోధన కార్యకలాపాలు, ప్రచురణలు, ప్రాజెక్టులు, సెమినార్లు, వర్క్‌షాప్‌లు, శిక్షణ కార్యక్రమాలను పెంచడం, విశ్వవిద్యాలయ ప్రగతిని సాధించవచ్చని ఆయన అభిప్రాయపడ్డారు. అలాగే, మేధావులు పరిశ్రమలతో కలిసి ఉద్యోగావకాశాలు, ఇంటర్న్‌షిప్‌లు, విశ్వవిద్యాలయానికి నిధులు, పరిశోధన కార్యాచరణలు, గెస్ట్ లెక్చర్లు నిర్వహించేందుకు ప్రఖ్యాత ఫ్యాకల్టీని ఆహ్వానించడం అవసరమని డాక్టర్ రాజశేఖర్ సూచించారు. అలాగే, బోధనేతర సిబ్బంది సమర్థవంతమైన టీం వర్క్ కలిగి ఉండాలని, సింగిల్ విండో సిస్టమ్, ఆటోమేషన్ సిస్టమ్, అభిప్రాయ, అభినందన అంశాల్లో అభివృద్ధి సాధించాలని, విశ్వవిద్యాలయంలో పనితనం కల్పించే వాతావరణాన్ని పెంపొందించుకోవాలని ఆయన సూచించారు. ఈ సమీక్షలో, వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ ఎస్.విజయ భాస్కర్ రావు, నిపుణుల కమిటీ సభ్యులు డాక్టర్ రాజశేఖర్ బెల్లంకొండ ఫార్మర్ ప్రో వైస్ చాన్సలర్, హైదరాబాద్ విశ్వవిద్యాలయం), ప్రొఫెసర్ పీజుష్ కాంతి పాణిగ్రహి (డైరెక్టర్, ఐక్యూఏసీ, కలకత్తా విశ్వవిద్యాలయం) ప్రొఫెసర్ సంజయ్ ధోలే (డైరెక్టర్ సావిత్రిబాయి పూలే విశ్వవిద్యాలయం) రిజిస్ట్రార్ డా.కె.సునీత, కోఆర్డినేటర్ ఎన్‌ఐఆర్‌ఎఫ్ డాక్టర్ ఎస్.బి.సైనాథ్, ఇతర విశ్వవిద్యాలయ ఎన్‌ఐఆర్‌ఎఫ్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



## ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్‌గా తటవర్తి వాసు

**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి మున్సిపల్ 29వ వార్డు తెలుగుదేశం నాయకులు తటపర్తి వాసు ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్‌గా నియమితులైనారు. ఎన్నో సంవత్సరాలుగా తెలుగుదేశం పార్టీలో ఉంటూ పార్టీకీ ఎన్నో సేవలు అందించి నందుకు గుర్తించి ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్‌గా నియమించడం ఎంతో సంతోషంగా ఉందని, ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ తట్టవర్తి వాసు తెలిపారు. అనంతరం కావలి నియోజకవర్గం కి చెందిన రాష్ట్ర వాణిజ్య విభాగ అధికార ప్రతినిధిగాను ఆర్యవైశ్యులుగా ఎంతో సేవ చేయడం, తన సేవను గుర్తించిన కావలి శాసనసభలు కావ్య కృష్ణారెడ్డి ఈ నియమించడంజరిగిందని నా మీద నమ్మకం ఉంచి నాకు ఈ పది బాధ్యతలు అప్పచెప్పిన కావలి ఎమ్మెల్యేకు, రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ డుండి రాకేష్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఆర్యవైశ్యుల సంక్షేమానికి కృషి చేస్తానని తెలిపారు.

## కార్తీక పౌర్ణమి సందర్భంగా విశేష పూజలు



**కావలి, మేజర్‌న్యూస్ :** ముసునూరు హరిహర సహిత హనుమత్ క్షేత్రంలో కార్తీక పౌర్ణమి కృత్తిక నక్షత్రం సందర్భంగా శుక్రవారం విశేష పూజా కార్యక్రమం జరుగుతుందని సహస్ర లింగేశ్వరునికి మహాన్యాస 108 శివలింగాలకు సామూహిక రుద్రాభిషేకం సాయంకాలం 108 కిలోల ఆవు నెయ్యితో, 40 అడుగుల ఎత్తులో కృత్తికా జ్యోతి ప్రజ్వలన జరుగుతుందని అలాగే 1008 దీపాలతో ఆలయ దీపాలంకరణ అనంతరం లక్ష దీపోత్సవం జ్వాలాతోరణం, వనభోజ మహా ఉత్సవం జరుగుతుందని కావున భక్తులు పాల్గొని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వేదగిరి సూర్యనారాయణ చార్యులు తెలిపారు.

## సర్వసభ్య సమావేశం వాయిదా



**విడవలూరు, మేజర్‌న్యూస్ :** మండల కార్యాలయంలో మంగళవారం జరగవలసిన సాధారణ సర్వసభ్య సమావేశాన్ని వాయిదా వేసినట్లు ఎంపీడీఓ నగేష్ కుమారి తెలిపారు. ఈ సాధారణ సర్వ సభ్య సమావేశంలో సభ్యుల కోరం లేని కారణంగా వాయిదా వేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## కెమెరామెన్ మృతి బాధాకరం : మంత్రి ఆనం



**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** సుదీర్ఘకాలంగా జర్నలిజం వృత్తిలో కొనసాగుతూ అందరికీ సుపరిచితుడు, మంచి వ్యక్తిగా నెల్లూరులో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న ఛానల్‌లో వీడియో జర్నలిస్ట్ జార్జి ఆకస్మిక మృతి బాధాకరమని, రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి తన సంతాపాన్ని తెలిపారు. చివరి వరకు సమర్ధవంతంగా విధులు నిర్వహించడం జార్జ్ పనితీరుకు, విధుల పట్ల అంకితభావానికి నిదర్శమని మంత్రి అన్నారు. జార్జి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులకు కొండంత మనోధైర్యాన్ని ప్రసాదించాలని ఆ భగవంతుడిని మనస్ఫూర్తిగా ప్రార్థిస్తూ.. తన ప్రగాఢ సానుభూతిని మంత్రి వ్యక్తం చేశారు.

## పోలీసు ఆస్తులు అక్రమిస్తే చర్యలు తప్పవు



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** పోలీసు శాఖకు సంబంధించిన ఆస్తులను అక్రమిస్తే చర్యలు తప్పవని సీఐ ఎన్.వెంకటరావు, ఎస్ఐ కె.ఇంద్రసేనా రెడ్డిలు హెచ్చరించారు. మంగళవారం పట్టణంలోని దిలావర్ భావి వీధిలో గల పాత పోలీసు క్వార్టర్ను వారు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తమ శాఖకు సంబంధించి ఆస్తులను రెవెన్యూ సిబ్బందిచే సర్వే నిర్వహించి హద్దులు ఏర్పాటు చేయడం జరుగుత ందన్నారు. క్వార్టర్స్ స్థలాన్ని ఎవరైనా ఆక్రమించి ఉంటే చర్యలు తీసుకొంటామన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# తెలుగుదేశం సభ్యత్వం బహుళ ప్రయోజనకరం

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** తెలుగుదేశం సభ్యత్వం స్వీకరించడం బహుళ ప్రయోజన కరమని ఆత్మకూరు పట్టణంలోని 4వవార్డు టీడీపీ నాయకుడు దాసరి మధుసూధనరావు పేర్కొ న్నారు. గత ఐదు రోజులుగా 4వవార్డు పరిధిలో ముమ్మరంగా టీడీపీ సభ్యత్వం చేయిస్తున్న మధుసూధనరావు మంగళవారం కూడా ముమ్మ రంగా నమోదు చేయించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలుగుదేశం పార్టీ సభ్యత్వం స్వీకరించిన వారు ప్రభుత్వం ద్వారా అమలుచేసే అభివృద్ధి, సంక్షేమకార్యక్రమాల అమలులో భాగస్వామ్యులై ప్రజలకు సేవలందిం చగలరని, దాంతోపాటు సభ్యత్వం స్వీకరించిన వారికి 5లక్షల రూపాయల ఉచితభీమా సౌకర్యం ఉంటుందన్నారు. పార్టీసభ్యత్వం స్వీకరించిన వారి సంక్షేమం కోసం కృషిచేసే ఏకైక పార్టీ తెలుగుదేశం అని మధుసూధనరావు పేర్కొ న్నారు. తెలుగుదేశం ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను క్రమక్రమంగా అమలు చేస్తూ



ప్రజ లకు మేలు చేస్తున్నారని, గత ఐదేళ్ళుగా నిర్లక్ష్యానికి గురైన పెండింగ్ ప్రాజెక్టులన్నింటికి టీడీపీ ప్రభుత్వంలో పున:ప్రారంభ వైభవం లభించిందన్నారు. పెన్షన్లను ఒకేదపా 1000 రూపాయలు పెంచడంతోపాటు ఇంటింటికే పంపిణీ సాగుతుందని, 1వతేదీ సెలవు అయితే 31వతేదీనాడే పెన్షన్ పంపిణీ జరుగుతుం దన్నారు. మెగా డిఎస్‌సి ప్రకటన జరిగిందని, త్వరలో అమలుకాబోతుందని, మహిళలకు ఉచిత గ్యాస్ పంపిణీ ప్రారంభమైందని ఆయన వివరించారు. అందరూ ఈ విషయాలన్నింటినీ గమనించి స్వచ్ఛందంగా తెలుగుదేశం సభ్యత్వం స్వీకరించాలని మధుసూధనరావు కోరారు. ఈకార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు సీహెచ్ ఈశ్వరరెడ్డి, గోరీ షబ్బీర్, దాసరిబాలకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# విడవలూరులో భారీ వర్షం

▶ లోతట్టు ప్రాంతాలు జలమయం



**విడవలూరు, మేజర్‌న్యూస్ :** బంగాళాఖాతంలో ఏర్పడిన ఉపరితల ఆవ ర్తనం కారణంగా విడవలూరు మండల వ్యాప్తంగా మంగళవారం వేకువ నుంచి ఉరుములతో కూడిన భారీ వర్షం పడింది. ఈ కారణంగా ప్రధాన రోడ్లు జలమయం లోతట్టు ప్రాంతాలు బురదమయంగా మారాయి. దీంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఉపరితల ఆవర్తనం మండలంలోని తీరప్రాంతంపై ప్రభావం చూపింది. మండలంలోని ఊటుకూరు, రామతీర్థం, రామచంద్రాపురం తీర ప్రాంతాలలో అలలు ఉవ్వెత్తున ఎగసిపడుతున్నాయి. దీంతో మత్స్యకారులు తమ బూట్లు వలన సురక్షిత ప్రాంతాలకు తరలించుకున్నారు. ఎడతెరిపిలేని వర్షం కారణంగా చిరు వ్యాపారులు, విద్యార్థులు, మహిళలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు.

# 18 ఏళ్లు నిండిన ప్రతిఒక్కరికి కేన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** వైద్యఆరోగ్య సిబ్బంది ప్రతి ఇంటిని సందర్శించి 18ఏళ్లు నిండిన ప్రతిఒక్కరికి కేన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించాలని ఆడిషనల్ డీఎంహెచ్ వో షేక్ ఖాదర్వాలీ పేర్కొన్నారు. మం గళవారం గండిపాళెం, దుత్తలూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను సందర్శించి సిబ్బందితో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సిబ్బందికి కేటాయించిన లక్ష్యాలను నూరు శాతం పూర్తి చేయాలన్నారు. గళ్ళ పరీక్ష నమూనాలను నాణ్యతగా తీసి ల్యాబ్కు పంపాలన్నారు. అడల్ట్ బీసీజీ వ్యాక్సిన్ కార్యక్రమాన్ని నూరు శాతం పూర్తి చేయాలన్నారు. టీబీ వ్యాధిగ్రస్తులకు సకాలంలో మందులు మింగించేలా చర్యలు చేపట్టాలన్నారు. అనంతరం సంబంధిత రికార్డులు పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వైద్యులు శివకల్పన. అయూబ్, సీహెచ్‌వ్‌లు శివకుమారి, ఓంకారయ్య, హెచ్.వెంకట సుబ్బయ్య, ఆరోగ్య పర్యవేక్షకులు భోగ్యం వెంకటేశ్వర్లు, ఖాజామొహిద్దీన్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సన్నపురెడ్డిని కలిసిన మిడతల రమేష్

**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** భారతీయ జనతా పార్టీ నాయ కుడు సన్నపు రెడ్డి సురేష్ రెడ్డికి ఇటీవల కూటమి ప్రభుత్వం ప్రకటించిన నామినేటెడ్ పదవు లలో నెల్లూరు ఆర్టీసీ చైర్మన్‌గా ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో బీజేపీ పార్టీలోని సీనియర్ నాయకుల ఇళ్లకు వెళ్లి వారిని గౌరవిస్తున్నారు. ఈ క్రమంలో మంగళవారం బీజేపీ



సీనియర్ నాయకుడు నమామి గంగే కన్వీనర్ మిడతల రమేష్ నివాసానికి వెళ్లి ఆయనకు శాలువా కప్పి పుష్ప గుచ్చాని అందజేశారు. ఈ సందర్భంగా ఆర్టీసీ చైర్మన్‌గా నియమితులైన సురేష్‌రెడ్డికి రమేష్ సతీమణి మహాలక్ష్మి శుభాకాంక్షలు తెలియజేశారు.

# మంత్రి నారాయణకు రచనాజ్ఞాపికతో నాగేశ్వరమ్మ సన్మానం

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర మున్సిపల్ శాఖామాత్యులు డాక్టర్ పొంగూరు నారాయణకు ఉపాధ్యాయిని, ఏపీ కాపు ఉపాధ్యాయుల సంక్షే మసంఘ జిల్లా కార్యవర్గసభ్యురాలు పార్లపల్లి నాగేశ్వరమ్మ తాను రచించిన భావవీచికలతో కూడి సన్మానపత్రాన్ని అందజేసి ఘనంగా సన్మా నించారు. మంత్రి నారాయణ సేవలు, ఆయన ఘనతను కొనియాడుతూ నాగేశ్వరమ్మ తన ప్రతిభావిజ్ఞనంతో రచన చేశారు. ఇటీవల నెల్లూరులో కాపు ఉపాధ్యాయ సంక్షేమ సంఘం (కట్వా) ఆధ్వర్యంలో ప్రముఖ చెస్ట్‌స్పెషలిస్ట్ డాక్టర్ పోకల రవి జిల్లాలోని ప్రతిభచూపిన బలిజ విద్యార్థులకు దాదాపు 4.5లక్షల రూపా యల పారితోషికాలను అందజేసిన ప్రత్యేకభారీ కార్యక్రమంలో డాక్టర్ పొంగూరు నారాయణ విశిష్టఅతిథిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా నాగే శ్వరమ్మ రచించిన సన్మానపత్రాన్ని మంత్రికి సమ ర్పించారు. మంత్రి సంతోషపడి నాగేశ్వరమ్మకు కృతజ్ఞతలు తెలిపారు. నాగేశ్వరమ్మ నెల్లూరు కార్పోరేషన్ పరిధిలోని ఉన్నత పాఠశాలలో హిందీపండిట్‌గా పనిచేస్తూ అత్యంత చిత్తశుద్ధితో అంకితభావంతో విధులు నిర్వహిస్తూ విద్యా ర్థులకు నాణ్యమైన బోధనగావిస్తుంటారు. తీరిక సమయాల్లో ఆమెలోని ప్రతిభ, ప్రజ్ఞలతో రచనలు



చేస్తూ కథలు, కథానికలు రాయడం, విశ్లేషిం చడం కొనసాగిస్తుంటారు. దాంతోపాటు ఉపాధ్యా యుల సంక్షేమం, హక్కుల పరిరక్షణ, కోర్కెల సాధనకోసం ఏపి కాపు ఉపాధ్యాయ సంక్షేమ సంఘం (కట్వా)లో జిల్లా కార్యవర్గసభ్యురాలుగా కొనసాగుతూ కీలకంగా వ్యవహరిస్తుంటారు., నాగేశ్వరమ్మ తండ్రి రిటైర్డ్ ఉపాధ్యాయులు కాగా భర్త కోలా శ్రీహరిరావు ప్రవేటు ఉపాధ్యా యుడుగా కొనసాగుతుండగా సోదరులు పార్లపల్లి హజరత్తయ్య (రిటైర్డ్‌టీచర్), పార్లపల్లి నాగరాజా రావు, పార్లపల్లి సుధాకరరావులు ఉన్నత పాఠశాలల్లో ఉపాధ్యాయులుగా పనిచేస్తున్నారు. అందరి సహకారంతో భర్త ప్రోత్సహంతో నాగేశ్వ రమ్మ ఉపాధ్యాయినిగా, రచయితగా, నాయకు రాలుగా కొనసాగుతూ జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును కూడా సాధించారు. ఉపాధ్యాయులు, ఉపాధ్యాయసంఘాలవారు, వివిధ ప్రజాసంఘాలవారు ఆమెను అభినందిస్తూ భవిష్యత్తులో మరింగా బోధన, సామాజికసేవలు, రచనాసేవలు అందించాలని ఆకాంక్షించారు.

# జోరు వానలో సీపీఎం ప్రజాపోరు..



**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు సిటీ 11వ డివిజన్ పరిధిలోని ఎన్టీఆర్ నగర్లో మంగళవారం మధ్యాహ్నం జోరు వర్షం వస్తున్నప్పటికీ ప్రజాపోరు నిర్వహించిన సీపీఎం నాయకులు,కార్యకర్తలు.ఎన్టీఆర్ నగర్ ఏర్పడి 35 సంవత్సరాలు అవుతున్న పట్టాలు లేకపోవడం పాలకుల నిర్లక్ష్య ధోరణికి నిదర్శనం అని తక్షణమే రిజిస్ట్రేషన్ పట్టాలి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ట్రూ అప్ చార్జీలను ప్రభుత్వమే భరించాలి. స్మార్ట్ మీటర్లు బిగించే చర్యలను ఆపాలని కోరారు. 14న కలెక్టర్ ఆఫీస్ వద్ద జరిగే మహాధర్నాను జయప్రదం చేయాలని సీపీఎం నేతల పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో సిపిఎం నెల్లూరు నగర కార్యదర్శివర్గ సభ్యులు జి.నాగేశ్వరరావు, కాయంబు శ్రీనివాసులు, పి.సూర్యనారాయణ, నగర కమిటీ సభ్యులు బీపీ నరసింహ, కత్తి పద్మ, మూలం ప్రసాద్, అత్తిమూరు శ్రీనివాసులు, అల్లంపాటి శ్రీనివాసులు రెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎన్‌పీసీఐ నమోదు చేసుకోండి : ఎంపీడీఓ

**అనుమసముద్రంపేట, మేజర్‌న్యూస్ :** మండలంలో ఎన్‌పీసీఐ నమోదు చేయన వారు వెంటనే నమోదు చేసుకోవాలని ఏఎస్పేట ఎంపీడీవో ప్రసన్నకుమారి పేర్కొన్నారు. మండల పరిధిలో 4582 మంది ఎన్‌పీసీఐ లింక్ చేయించుకోవలసిన వారు ఉన్నారని, కావున ప్రతి ఒక్కరూ మీ పరిధిలోని పోస్ట్ ఆఫీస్ బ్యాంకులకు వెళ్లి ఎన్‌పీసీఐ లింక్ చేయించుకోవా ల్సిందిగా తెలిపారు. ప్రభుత్వం నుంచి వచ్చే పథకాలు అన్ని అందిపుచ్చు కోవాలంటే ప్రతి ఒక్కరూ పోస్ట్ ఆఫీస్‌లో గాని బ్యాంకుల్లో కానీ మీ యొక్క మొబైలు, ఆధారు లింక్ చేయించుకోవాల్సిందిగా కోరారు.

# రీ సర్వేలో వచ్చిన భూ సమస్యలను పరిష్కరించుకోండి

కొడవలూరు, మేజర్‌న్యూస్ : కొడవలూరు మండలం కొడవలూరు గ్రామంలో రాష్ట్ర పభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రీ సర్వేలో వచ్చిన భూ సమస్యలపై గ్రామసభ నిర్వహించడం జరుగుతుందని, 16 రెవెన్యూ గ్రామాల్లో రీ సర్వే గ్రామసభ పూర్తి చేయడం జరిగిందని మా పరిధిలో ఉన్నటువంటి సమస్యలను పరిష్కరించడం జరుగుతుందని మా పరిధిలో లేనటువంటి సమస్యలు పై అధికారులు దృష్టికి తీసుకువెళ్లి సమస్యను పరిష్కరించడం జరుగుతుందని తహసిల్దార్ స్ఫూర్తిరెడ్డి తెలియజేశారు. ఈ సందర్భంగా రైతులు తువ్వర ప్రవీణ్ మాట్లాడుతూ.. కొడవలూరు గ్రామానికి సంబంధించిన 380/ఏ, 380/బి సర్వే నంబర్లలో మేరీ సువర్ణ కుమారి ఆక్రమించిన 5 ఎకరాల 15 సెంట్లు హోమ్‌కి సంబంధించిన స్థలం ఉందని, అదేవిధంగా వైఎస్ఆర్సిపి నాయకులు ఆక్రమించిన 3.35 సెంట్లు ఈ మొత్తం ప్రభుత్వం భూమిని స్వాధీనం చేసుకొని పేద ప్రజలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని మండల తాసిల్దారు గారికి వినతి పత్రం సమర్పించడం జరిగిందని తెలియజేశారు. 3.15 ఎకరాల గురించి పోసిం రెడ్డి సునీల్ కుమార్ రెడ్డిని వివరణ అడగగా ఆ యొక్క భూమిని 35 సంవత్సరాల క్రితం మేము కొనుగోలు చేసి కోవూరు సబ్ రిజిస్టర్ కార్యాలయంలో రిజిస్టర్ చేసుకున్నామని ఆ భూములకు సంబంధించిన శిస్తులు వగైరాలు మేమే చెల్లించుకుంటున్నామని ఆ భూమి మేము కొనేటప్పుడు పట్టాగా రికార్డులలో నమోదు చేయబడి ఉందని పాసుబుక్కులు




అడంగల్ మా పేరు మీదే ఉన్నాయని, ఈ విషయం జాయింట్ కలెక్టర్ రెవిన్యూ కోర్టు పరిధిలో విచారణకు హాజరయ్యామని, గతంలో రెవెన్యూ అధికారులు చేసిన అవకతవకల వల్ల రైతులు ఎన్నో ఇబ్బందులకి గురి అవుతూ కోర్టుల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి ఏర్పడిందని వాపోయారు. ఈ విషయంపై మండల తహసిల్దార్‌ని అడుగగా ఈ భూమికి సంబంధించి జాయింట్ కలెక్టర్ రెవిన్యూ కోర్టు పరిధిలో ఉందని జాయింట్ కలెక్టర్ తీసుకునే నిర్ణయాన్ని బట్టి మేము ముందుకు వెళ్తామని తెలియజేశారు.

# కాలువలపై ఉన్న ఆక్రమణలు వెంటనే తొలగించాలి





కొడవలూరు, మేజర్‌న్యూస్ : కొడవలూరు మండలం నార్త్ రాజుపాలెం గ్రామంలో నీటిపారుదల కాలువలపై ఉన్న ఆక్రమణలు వెంటనే తొలగించాలని తెలుగుదేశం పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు కరకటి మల్లికార్జున పేర్కొన్నారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు కరకటి మల్లికార్జున మాట్లాడుతూ.. నీటిపారుదల శాఖకు సంబంధించిన కాలువలు, తలమంచి కాలువ, బొబ్బరు కాలువ, వరవ కాలువ ఆక్రమణలకు గురయ్యాయన్నారు. ఇటీవల కోవూరు నియోజకవర్గం ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి చొరవతో కొన్ని కాలువలు పూడిక తీయడం జరిగిందని, ఈ కాలవలను ఆక్రమించి కాలువలపై శాశ్వత కట్టడాలు కట్టుకున్న వాటిని కూడా నీటిపారుదల శాఖ అధికారులు వెంటనే తొలగించి నీరు పోయే విధంగా చర్యలు తీసుకోవాలని తెలియజేశారు. కొందరు రియల్ ఎస్టేట్ వ్యాపారులు ఎక్కడికక్కడ కాలువలు పూడ్చి వేశారని, ఈ నీటిపారుదల కాలువలకు గ్రామంలో ఉన్న డ్రైనేజీ మొత్తం కాలువలకు వదులుతున్నారని ఆ నీటిలో పంటలు పండించడం రైతులకు కత్తి మీద సాములాగా తయారై చాలా ఇబ్బందికరంగా ఉందని, ఆ డ్రైనేజీ ఇరిగేషన్ కాలువలకు పెడుతుంటే అధికారులు నిమ్మకు నీరు ఎత్తినట్లు వ్యవహరిస్తున్నారని, వర్షాలు వచ్చి వరదల లాంటివి వచ్చినప్పుడు గ్రామాలు మునిగిపోవడం ఖాయమని తెలియజేశారు.

# జిల్లా సమస్యలపై వినతి

▸ సర్వేయర్ల సంఘం



కావలి, మేజర్‌న్యూస్ : సర్వేయర్లు ఎదుర్కొంటున్న సమస్యలపై జిల్లా ల్యాండ్ అధికారి వై.నాగ శేఖర్‌ను కలిసి జిల్లాలో ప్రస్తుతం ఎదుర్కొంటున్న సమస్యలపై రాబోయే సర్వే, రీ సర్వేల్లో భాగంగా సర్వేర్లకు అవసరమైన లాప్టాప్స్, స్టేషనరీ బిల్లుల గురించి, గ్రామ సర్వేయర్ల సీనియార్టీ లిస్టు పబ్లికేషన్ విషయమై వినతిపత్రాన్ని అందించారు. అనంతరం నాగశేఖర్ మాట్లాడుతూ.. ప్రస్తుతం హౌసింగ్ సర్వే లెటర్స్ సర్వే ఎలా విషయమై జాయింట్ కలెక్టర్‌తో మాట్లాడడం జరిగిందని వారు తెలిపారు. అలాగే సీనియార్టీ లిస్టు విషయమై తెలిపారు. ఈ కార్యక్రమంలో స్టేట్ కోఆర్డినేటర్ సిహెచ్. అంకయ్య, జిల్లా ప్రెసిడెంట్ బి.లక్ష్మీనంద, ఉమెన్స్ సెక్రెటరీ ఎం.రేష్మ, జిల్లా జాయింట్ సెక్రెటరీ ఎ.యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

## నల్లపురెడ్డిని కలిసిన పలువురు వైసీపీ నాయకులు



నెల్లూరు, మేజర్‌న్యూస్ : వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధిగా నియమితులైన మాజీ మంత్రి నల్లపరెడ్డి ప్రసన్న కుమార్‌రెడ్డి నెల్లూరులోని వారి నివాసంలో మంగళవారం ఇందుకూరుపేట మండలం, మైపాడు గ్రామ వైస్సార్సీపీ నాయకులు గజ్జేల లింగారెడ్డి, దేవరపల్లి పరంధామరెడ్డి, మాచర్ల రాజగోపాల్ రెడ్డి, కాకుటూరు వెంకటకృష్ణారెడ్డి, దేవరపల్లి క్రాంతి కుమార్ రెడ్డి, కావలి వెంకయ్య, మహేష్, విజయ్, చంద్రయ్య, సుధాకర్, దేవి ప్రసాద్ మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

## గ్రామ, మండల అభివృద్ధి ప్రణాళికలపై శిక్షణ

రాపూరు, మేజర్‌న్యూస్ : మండలంలోని జడ్పీటీసీ, ఎంపీటీసీలు, గ్రామాల సర్పంచులు, వీఓలు ఐకేపీ, పంచాయతీ కార్యదర్శులు, అన్ని సచివాలయాల డిజిటల్ అసిస్టెంట్లు, కంప్యూటర్ ఆపరేటర్లు మండల స్థాయి లైన్ డిపార్ట్మెంట్ అధికారులు మండల పరిషత్ కార్యాలయంలో జరిగే ఒక రోజు ఈనెల 16న ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 6గంటల వరకు జరిగే ఓరియంటేషన్ ప్రోగ్రామ్‌కి వంద శాతం హాజరు కావాల్సిందిగా మండల అభివృద్ధి అధికారి భవానీ కోరారు. ఈ మేరకు ఆమె మంగళవారం ఒక పత్రికా ప్రకటన విడుదల చేశారు.

## ముఖ్యమంత్రి చంద్రబాబుకు కృతజ్ఞతలు



నెల్లూరు, మేజర్‌న్యూస్ : కూటమి ప్రభుత్వంలో క్రిస్టియన్ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్‌కి బడ్జెట్‌లో 151 కోట్లు కేటాయించడం హర్షించదగ్గ విషయమని రాష్ట్ర తెలుగుదేశం పార్టీ క్రిస్టియన్ మైనార్టీ సెల్ ఉపాధ్యక్షుడు డాక్టర్ ఉరుందూరు సురేంద్రబాబు తెలిపారు. ఈ సందర్భంగా మంగళవారం ఆయన మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బడ్జెట్లో క్రైస్తవ సమాజానకు అధిక నిధులు కేటాయించినందుకు కృతజ్ఞతలు. ముఖ్యంగా సంఘ కాపరులకు గౌరవ వేతన్నాం నిమ్మితం రూ.29.49 కోట్లు కేటాయించడం రాష్ట్ర లోని పాస్టర్స్ అందరు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు ప్రత్యేక కృతజ్ఞతలు. గతంలో నెల్లూరు టీడీపీ నాయకుల ద్వారా బరియల్ గ్రౌండ్, కమ్యూనిటీ హాల్ కోసం స్థలం కేటాయింపు, బాప్తిసం ఘాట్ ప్రతి పాదన, చర్చి నిర్మాణాల కోసం నిధులు కేటాయించడం లాంటి ఎన్నో కార్యక్రమాలు టీడీపీ ప్రభుత్వంలో జరిగాయన్నారు. మరిన్ని సంక్షేమ పథకాలు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ద్వారా తెచ్చుకుందామని తెలిపారు. క్రైస్తవ సమాజానికి టీడీపీ ఎంతో కృషి చేస్తుందని దీని ద్వారా తెలుసుకోవచ్చు అన్నారు.

## తుఫాను వల్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



కావలి, మేజర్‌న్యూస్ : బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడిన సందర్భంగా కావలి నియోజకవర్గ ప్రజలు నవంబర్ 12, 13, 14వ తేదీలలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కావలి పట్టణ ప్రజలకు ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి విజ్ఞప్తి చేశారు. తుఫాన్ తీవ్రత పట్ల అవగాహన కలిగి ఉండి తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. అలాగే సమయంలో వెనుగాలు వచ్చే అవకాశం, పిడుగుపడే ప్రమాదం ఉన్నందునపశువుల కాపర్లు, రైతులు, ముఖ్యంగా మత్స్యకారులు వేటకు వెళ్లకుండా అప్రమత్తంగా ఉండాలని, అలాగే పిల్లలు, గర్భిణీ స్త్రీలు, చిన్నపిల్లల తల్లులు, వయోవృద్ధులు ఇళ్ల విడిచి బయటకు రావద్దని తెలిపారు. అలాగే లోతట్టు ప్రాంతాల్లో నివసించే ప్రజలు సురక్షిత ప్రాంతాలకు తరలి రావాలని పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేశారని, అలాగే ప్రతి మండల కేంద్రంలో సహాయక కేంద్రాలు ఏర్పాటు చేసి ఉన్నారని, ఏ కష్టం వచ్చినా సచివాలయం ఉద్యోగులు తెలుగుదేశం పార్టీ నేతలు సిద్ధంగా ఉన్నారని ధైర్యంగా ఉండాలని సందర్భంగా తెలిపారు.

## నేడు డయల్ యువర్ డీఎం కార్యక్రమం

రాపూరు, మేజర్‌న్యూస్ : రాపూరు డిపో బస్సు సర్వీసులపై తగిన సూచనలు, సమస్యలు తెలుపుకోవడానికి బుధవారం డయల్ యువర్ డీఎం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు రాపూరు డిపో మేనేజర్ ఓ ప్రకటనలో తెలిపారు. కావున ప్రయాణీకులు, ఈ ప్రాంత ప్రజలు, మధ్యాహ్నం 3గంటల నుండి సాయంత్రం 4గంటల వరకు 9959225651 నంబరుకి ఫోన్ చేసి సలహాలు, సూచనలు తెలపాలని కోరారు.

## సేవ చేయడం అదృష్టం : నూనె మల్లికార్జున యాదవ్



నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ : దైవసేవ చేయడం అంటే పూర్వ జన్మ సుకృతం సేవ చేయడంలో కలిగే ఆనందం చాలా గొప్పదని జనసేన కోర్ కమిటీ సభ్యుడు నూనె మల్లికార్జున యాదవ్ అన్నారు. మంగళవారం నెల్లూరు నుంచి విశాఖపట్నంలోని ఎస్ కోట శృంబల నగరిలో జరిగే కార్తీక పౌర్ణమి ధ్యానం అన్నదాన కార్యక్రమంలో సేవ చేసేందుకు జాహిర్ ఆధ్వర్యంలో వెళ్తున్న వారికి పండ్లు పంపిణి చేశారు. ఈ సందర్భంగా మల్లికార్జున మాట్లాడుతూ.. తన తండ్రి స్ఫూర్తితో దేవుని ఆశీస్సులతో తన శక్తి కొద్దీ సేవ కార్యక్రమాలు చేయడం జరుగుతుందని తెలియజేశారు. ఇప్పటికే కొన్ని సందర్భాలలో పేదలకు అన్నదానం చేస్తున్న విషయం తెలిసిందే. భవిష్యత్‌లో మరిన్ని సేవా కార్యక్రమాలు చేస్తానని చెప్పారు.

# బదిలీ ఉద్యోగుల సేవలు మరువలేనివి : ఎంపీపీ కేతా






**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరునుండి బదిలీ అయిన కార్యాలయ సిబ్బంది, పంచాయతీల కార్యదర్శుల సేవలు మరువలేనివని, ఎలాంటి వివాదాలకు, ఆరోపణలకు అవకాశం లేకుండా ప్రజలకు సేవలందించారని, చిత్తశుద్ధిగా విధులు నిర్వహించారని స్థానిక మండలాధ్యక్షుడు, జిల్లా మండలాధ్యక్షుల సంఘ అధ్యక్షుడు కేతా వేణుగోపాల్‌రెడ్డి పేర్కొన్నారు. ఆత్మకూరు మండలపరిషత్ నుండి ఇటీవల బదిలీఅయిన ఉద్యోగులు, పంచాయతీల కార్యదర్శులకు మంగళవారం ఎంపిడివో పి.ఐజాక్‌ప్రవీణ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన బదిలీ వీడ్కోలు సన్మాన కార్యక్రమానికి మండలాధ్యక్షుడు వేణుగోపాల్‌రెడ్డి అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఇటీవల ఆత్మకూరు మండలపరిషత్ కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ కె.ప్రసాద్ బాబు, టైపిస్ట్ సి.రామకృష్ణ, ఆఫీస్‌సబార్డినేట్ ఎస్.కె.షఫీ, పంచాయతీ కార్యదర్శులు ఆర్.అంకయ్య, పి.భాస్కరరావు, జి.జయచంద్ర, బి.నరశింహులు, జె.రూపేష్, ఆర్.శ్రీనివాసరావు, ఏ.పద్మజలు బదిలీ అయ్యారు. వారిని శాలువాలు, పుష్పగుచ్ఛాలతో ఎంపిపి, ఎండివోలు ఘనంగా సన్మానించారు. వారిసేవలను గురించి వేణుగోపాల్‌రెడ్డి, ఐజాక్‌ప్రవీణ్‌లు వివరించి కొనియాడారు. ఈకార్యక్రమంలో కార్యాలయ పాలనాధికారి కె.శ్రీనివాసరావు, పలువురు ఎంపిటిసి సభ్యులు, సర్పంచ్‌లు, కార్యాలయ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# కుస్తీపోటీల్లో బంగారుపతకం పొందిన బట్టేపాడు విద్యార్థిని

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** రాష్ట్రస్థాయిలో జరిగిన కుస్తీపోటీల్లో ఆత్మకూరు మండలం బట్టేపాడు ఉన్నతపాఠశాల విద్యార్థిని ఏ.అర్చన పాల్గొన్ని అత్యంత ప్రతిభ చూపి బంగారుపతకం పొందడంతోపాటు జాతీయస్థాయి పోటీలకు ఎంపికైంది. స్కూల్‌గేమ్స్‌ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో చిత్తూరు జిల్లా యాదమర్రిలో ఈనెల 9, 10, 11వ తేదీల్లో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో అండర్-17 69కేజీల విభాగంలో అర్చన విజయం సాధించి బంగారు పతకాన్ని కైవసం చేసుకొని జాతీయస్థాయి పోటీలకు ఎంపికైంది. ఈ పాఠశాలకు చెందిన పీఈటీ కె.వి.కృష్ణయ్య ప్రత్యేక కృషితో పలువురు రాష్ట్ర, జాతీయస్థాయిలో విజేతలుగా నిలిచారు. తాజాగా అర్చన బంగారుపతకం సాధించారు. ఆ విద్యార్థినిని పాఠశాల హెడ్మాస్టర్, ఉపాధ్యాయులు అభినందించారు. రాష్ట్ర ఉపాధ్యాయ సంఘ నాయకులు, ప్రతినిధులు కూడా అర్చనను అభినందించి జాతీయస్థాయిలో కూడా ప్రతిభ చూపి పతకం సాధించాలని ఆకాంక్షించారు.



# రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో స్కాలర్ షిప్‌లు పంపిణీ




**ప్రతి ఒక్క విద్యార్థి ఉన్న స్థాయికి ఎదగాలి**
**డీఈఓ బాలాజీ రావు వెల్లడి**

**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** ప్రతి ఒక్క విద్యార్థి ఉన్నత స్థాయికి ఎదిగి దేశ ప్రతిష్టతకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకొని రావాలని డీఈవో బాలాజీ రావు తెలిపారు. రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో రోటరీ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ప్రతిభావంతులైన విద్యార్థులకు మెరిట్ స్కాలర్ షిప్‌లను పంపిణీ చేశారు. విద్యార్థి ఉన్న స్థాయిని అధిరోహించగలుగుతారని పేర్కొన్నారు. వివిధ ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలో చదువుతున్న ప్రతిభావంతుల విద్యార్థులకు గుర్తించి వారికి ప్రశంస పత్రాలు, బ్యాగులు, 5000 రూపాయల నగదును అందజేశారు. రోటరీక్లబ్ ప్రెసిడెంట్ బెజవాడ నరేష్ చంద్రారెడ్డి, ట్రస్ట్ చైర్మన్ బి.మధుసూదన్ రావు, సెక్రెటరీ సనత్ కుమార్ రెడ్డి, రోటరీ క్లబ్ సెక్రటరీ పి.అఖిలేష్ రెడ్డి, రోటరీ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## సిమెంట్ రోడ్డు నిర్మాణ పనులు పరిశీలన

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** మండలంలోని కొండాయపాళెం మాసాయిపేట గ్రామంలో జరుగ తున్న సిమెంట్ రోడ్డు నిర్మాణ పనులను మంగళవారం పంచాయతీరాజ్ డీఈ సీహెచ్ మణికుమార్ పరిశీలించారు. సిమెంట్ రోడ్ల నిర్మాణాల్లో నాణ్యతాప్రమాణాలు పాటించడంతోపాటు వీలైనంత త్వరగా పూర్తి చేయాలని సంబంధిత గుత్తేదారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈ శ్రీనివాసరాజు, టీడీపీ నాయకుడు తుమ్మల కిరణ్, సిబ్బంది. తదితరులు పాల్గొన్నారు.



## ఆరు నెలల్లో ఆనకట్ట ఆధునికీకరణ పనులు పూర్తి

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** రూ.9 కోట్లతో చేపడుతున్న ఉదయగిరి ఆనకట్ట ఆధునికీకరణ పనులు 6నెలల్లో పూర్తి చేయనున్నట్లు ఆత్మకూరు జలవనరుల శాఖ ఈఈ వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. మంగళవారం ఆనకట్ట ఆధునికీకరణ పనులను అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పనుల్లో నాణ్యతాప్రమాణాలు పాటించడంతోపాటు త్వరితగతిన పూర్తయ్యేలా చర్యలు చేపడతామన్నారు. కట్ట రివిటిమెంట్ పనులు పూర్తవగా, ప్రస్తుతం కట్ట చదును పనులు సాగుతున్నాయన్నారు. ఆధునికీకరణ పనులతో ఆనకట్ట సుందరంగా తయారవుతుండడంతో పట్టణ ప్రజలకు ఆహ్లాదకర వాతావరణం నెలకొంటుందన్నారు. ఈ కార్యక్రమంలో డీఈ కె.చంద్రమౌళి, ఏఈలు వేణు, సురేష్, నిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## జలదంకిలో భారీ వర్షంతో రోడ్లు జలమయం



**జలదంకి, మేజర్‌న్యూస్ :** బంగాళాఖాతంలో ఏర్పడిన ఉపరితల ఆవర్తనం కారణంగా జలదంకి మండల వ్యాప్తంగా మంగళవారం ఉదయం నుంచి ఉరుములతో కూడిన భారీ వర్షం పడింది. ఈ కారణంగా ప్రధాన రోడ్లు జలమయం లోతట్టు ప్రాంతాలు బురదమయంగా మారాయి. దీంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఉపరితల ఆవర్తనం జలదంకి మండలంలో ఎడతెరిపిలేని వర్షం కారణంగా చిరు వ్యాపారులు, విద్యార్థులు, మహిళలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. మండలంలో వర్షాలు కురిసి ఉండడంతో రైతులు ఆనంద వ్యక్తం చేస్తున్నారు.

## పిడుగుపాటున 11 గొర్రెలు మృతి

**కావలి, మేజర్‌న్యూస్ :** బంగాళాఖాతంలో ప్రభావం కావలి నియోజకవర్గంలో పొడుస్తున్న వర్షాల ప్రభావంతో రూరల్ మండలం కొత్త సత్ర గ్రామంలో పిడుగుపాటున 11 గొర్రెలు మరణించినట్లు కావలి తాసిల్దార్ శ్రావణ్ కుమార్ తెలిపారు. అనంతరం తహసిల్దార్ శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ.. కావలి పట్టణ ప్రజలు తుఫాన్ కారణంగా వృద్ధులు, గర్భిణి స్త్రీలు, బాలింతలు ఎవరు కూడా బయటకు రాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు.లోతట్టు ప్రాంతాల వారు సురక్షిత ప్రాంతాలకు తరలి వెళ్లాలని ప్రజలు అప్రమత్తంగా ఉండి తుఫాన్ తీవ్రత తగ్గేంత వరకు జాగ్రత్తగా ఉండాలని విజ్ఞప్తి చేశారు.

**నెల్లూరు కేంద్ర కారాగారంలో..**

## పశువుల బహిరంగ వేలం

**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు జిల్లా కేంద్ర కారాగార ఆవరణలో ఈనెల 19వ తేదీన పశువులను వేలం వేయనున్నట్లు కేంద్ర కారాగార పర్యవేక్షణ అధికారి ఎస్.రాజారావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ వేలంలో 8 మగ ఆవు దూడలు, ఆరు మగ బర్రె దూడలు, ఒక బర్రెను బహిరంగ వేలం ద్వారా విక్రయించనున్నట్లు ఆయన తెలిపారు. బహిరంగ వేలంలో పాల్గొనాలనుకునే వారు రూ 10 వేలు ధరావత్తు చెల్లించి వేలంలో పాల్గొనాలని ఆయన కోరారు. వివరాల కొరకు 9000990587 / 9440560894 నంబర్లలో సంప్రదించాలని రాజారావు కోరారు.

## భార్యను హత్య చేసిన భర్త



**బోగోలు, మేజర్‌న్యూస్ :** బోగోలు మండలం విశ్వధరాపేటలో మంగళవారం సాయంత్రం వివాహిత హత్యకు గురైంది. హత్య ఘటనపై పోలీసులకు సమాచారం అందడంతో ఘటన స్థలానికి చేరుకున్న కావలి డీఎస్పీ శ్రీధర్ బిట్రగుంట ఎస్సై బోజ్య నాయక్ మృతదేహాన్ని పరిశీలించి హత్య ఘటనపై కుటుంబ సభ్యులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. వివాహేతర సంబంధం నెపంతో భర్త క్షణికావేశంలో హత్యకు పాల్పడినట్లు పోలీసులు అంచనా. ఈ మేరకు నిందితుడి కోసం పోలీసులు గాలిస్తున్నట్లు తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు .మృతదేహాన్ని పోస్టుమార్టం కావలి ఏరియా ఆసుపత్రికి తరలిస్తున్నట్లు పేర్కొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత...




**గుడిపల్లి, మేజర్‌న్యూస్:** మండలంలో బిసానత్తం గ్రామంలో శాంతిపురం లోని గ్రేస్ మరియ స్వచ్ఛంద సంస్థ వారి ఆధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణ పై అవగాహన కల్పించుటకు 500 చెట్లను నాటడం జరిగింది. ఈ సందర్భంగా సేవా సంస్థ వ్యవహారాల అధికారి సిస్టర్ జేస్ మేరీ మాట్లాడుతూ ఆధునిక యుగంలో ప్రపంచం మొత్తం టెక్నాలజీకి అలవాటు పడి పర్యావరణంపై ఎవరు దృష్టి సారించడం లేదని అదేవిధంగా ఈ మధ్యకాలంలో ప్రపంచవ్యాప్తంగా ఎన్నో మార్పులను గమనిస్తూనే ఉన్నామని అందుకు ఉదాహరణ ఇక్కడ చూసిన ఫ్యాక్టరీలు, ఇంధన వాహనాల నుండి వచ్చు వాయు కాలుష్యము , కలుషితమైన నీరు వలన మన చుట్టూ ఉన్న పర్యావరణం దాదాపుగా నాశనం అయిందని, మన పర్యావరణాన్ని పరిరక్షించుకొనుటకు ప్రతి ఒక్కరు నడుం బిగించి చెట్లు నాటి రాబోయే తరానికి ఆరోగ్యవంతమైన ప్రకృతిని అందించాలని ఆమె తెలిపారు.

## కెనుమాకులపల్లి గ్రామంలో పొలం పిలుస్తోంది



**శాంతిపురం, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని కెనుమాకులపల్లి అబకలదొడ్డి జంగాలపల్లి గ్రామంలో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి జి.అపోజి మాట్లాడుతూ అధునాతన, సాంకేతిక ప్రకృతి వ్యవసాయంపై అవగాహన కల్పించారు. పంటలలో చీడపీడల నివారణ కొరకు తీసుకోవాల్సిన చర్యలు గురించి రైతులకు వివరించారు. జీరో బడ్జెట్ నేచురల్ ఫార్మింగ్, ప్రతి రైతు కుటుంబంలో పెరటి తోటలు పెంచుకోవడం చాలా అవసరమని రైతులకు తెలిపారు. అనంతరం కె నుమాకులపల్లి గ్రామం వద్ద పండించిన పలు రకాల పంటలను అధికారులు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి అపోజి రైతు సేవా కేంద్రాల సిబ్బంది,మండల ఉద్యానశాఖ అధికారి,జెడ్ బి ఎన్ ఎఫ్ సిబ్బంది, గ్రామస్తులు,రైతులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీ సభ్యత్వం నమోదు కార్యక్రమం



**శాంతిపురం, మేజర్‌న్యూస్:** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, సీఎం చంద్రబాబు నాయుడు పిలుపు మేరకు శాంతిపురం మండలం లోని అనికర పంచాయతీ అనికెరక్రాస్ టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమం. నిర్వహించారు క్లస్టర్ ఇంచార్జ్ లు విజయరామ్ రెడ్డి ఉదయ్ కుమార్ ఈ సందర్భంగా మాట్లాడుతూ... కుప్పం నియోజకవర్గంలో ఎప్పుడు లేనివిధంగా టిడిపి సభ్యత్వం నమోదు చేయాలని తెలుగుదేశం పార్టీ శ్రేణులకు సూచించారు. రూ. లక్ష కట్టిన వారికి శాశ్వత సభ్యత్వం అందించినట్లు తెలిపారు. రూ. నూరు రూపాయలు చెల్లించి సభ్యత్వం తీసుకొన్న వారికి గతంలో రూ. రెండు లక్షలుగా ఉన్న ప్రమాద బీమాను రూ. 5 లక్షలకు పెంచినట్లు వివరించారు. సభ్యత్వ కార్డు ఉన్న వ్యక్తి చనిపోయిన రోజే అంత్యక్రియలకు రూ. 10 వేలు అందించస్తారు అని అన్నారు. కార్యకర్తల కుటుంబాలకు విద్య, వైద్యం, ఉపాధి కోసం పార్టీ సాయం అందిస్తుంది. ఈ నేపథ్యంలో సభ్యత్వ నమోదును ప్రతిష్ఠాత్మకంగా తీసుకొని నేతలు, కార్యకర్తలు రికార్డు స్థాయిలో నిర్వహించాల అన్నారు. ఈ కార్యక్రమంలో అనికిరా క్రాస్ గ్రామస్తులు ముని రెడ్డి సుబ్రమణి గోపాల్ రెడ్డి రమేష్ మునిరత్నం అజ్జి బీరప్ప నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## 50 లీటర్ల నాటు సారా స్వాధీనం : ఒకరి అరెస్టు



**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** మండలం ఆర్కే విబి పేట పంచాయతీ పరిధిలో ఉన్న రాజుల కండ్రిగ దళితవాడలో దాడులు నిర్వహించి 50 లీటర్ల నాటుసార స్వాధీనం చేసుకున్నట్లు ఎన్ఫోర్స్మెంట్ అధికారులు తెలిపారు. చిత్తూరు డివిజన్ ప్రొహిబిషన్, ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ అసిస్టెంట్ కమిషనర్ శ్రీనివాసాచారి దేశాల మేరకు ఎన్ఫోర్స్మెంట్ సీఐ జవహర్ బాబు ఆధ్వర్యంలో కార్వేటి నగరం ప్రొహిబిషన్, ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని కార్వేటి నగరం మండలం ఆర్‌కెవిబి పేట పంచాయతీ పరిధిలో ఉన్న రాజుల కండ్రిగ గ్రామంలో నాటు సారాయి విక్రయిస్తున్న పొన్ను స్వామి. తండ్రి అర్జునయ్య. అతని వద్ద 50 లీటర్లు నాటు సారాయి కలిగి ఉన్నందుకు సదరు వ్యక్తిని అరెస్టు చేసి 50 లీటర్ల నాటు సారాయిని సీజ్ చేసినారు అనంతరం విచారణ నిమిత్తం కార్వేటినగరం ప్రొహిబిషన్, ఎక్సైజ్ స్టేషన్ నందు అప్పగించినారు. అనంతరం ఎన్ఫోర్స్మెంట్ అధికారులు మాట్లాడుతూ గ్రామాలలో నాటు సారాయి తయారు, నాటు సారాయి అమ్మకాలు, నాటు సారాయి కలిగి ఉండటం చట్టరీత్యా నేరమని తెలిపినారు. సదరు నేరాలకు సంబంధించిన ఫిర్యాదులను ఈ కింద తెలిపిన ఫోన్ నెంబర్లకు. 9182541299./8688122134. తెలపగలరు అని సూచించినారు పై దాడులలోఎస్ఐ సుబ్రహ్మణ్యం పృధ్వి సిబ్బంది హెడ్ కానిస్టేబుల్స్ ,ముని సుందరం. కృష్ణయ్య. విజయ్. హేమాద్రి. రాజ్దీప్. పాల్గొన్నారు.

## పరిశోధన విద్యార్థి నానికి డాక్టరేట్ ప్రదానం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** శ్రీపద్మావతి మహిళా వర్శిటీ విద్యా విభాగం పరిశోధక విద్యార్థిని బి.నానికి వర్శిటీ డాక్టరేట్ ప్రదానం చేశారు. ఆ విభాగం ఆచార్యులు సునీత బాయ్ మార్గదర్శకత్వం లో "యాంక్సిటీ అండ్ అకాడమిక్ స్ట్రెస్ ఇన్ రిలేషన్ టు అకాడమిక్ అచీవ్మెంట్ అఫ్ సెకండరీ స్కూల్ స్టూడెంట్స్" అనే అంశంపై పరిశోధన సమర్పించినందుకు గాను ఆమెకు డాక్టరేట్ లభించిందని వర్శిటీ డీన్ అఫ్ ఎక్సమినేషన్స్ ఆచార్య జీవన జ్యోతి తెలిపారు. ఈ సందర్భంగా పరిశోధన విద్యార్థి నానికి పలువురు అధ్యాపకులు పరిశోధన విద్యార్థులు అభినందనలు తెలిపారు.



## భవిష్యత్తుకు భరోసా టీడీపీ సభ్యత్వం

**- నియోజకవర్గ టిడిపి విస్తరణ విభాగ కమిటీ సభ్యులు కన్నన్**



**కుప్పం, మేజర్‌న్యూస్:** తెలుగుదేశం పార్టీ సభ్యత్వం తీసుకోవడం వల్ల వారి కుటుంబ సభ్యుల భవిష్యత్తుకు భరోసా దొరుకుతుందని కుప్పం నియోజకవర్గ టిడిపి విస్తరణ విభాగ కమిటీ సభ్యులు కన్నన్ తెలిపారు. మంగళవారం నాడు పట్టణ పరిధిలోని కొత్తపేట 14వ వార్డులో క్లస్టర్ ఇంచార్జ్ సత్యేంద్ర శేఖర్, కొత్తపేట యూనిట్ ఇంచార్జ్ ముఖేష్ (అప్పు) ల ఆధ్వర్యంలో టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎన్నికలు ఏవైనా ప్రజలు టిడిపికి ఓటు వేస్తే రాష్ట్ర భవిష్యత్తుకు భరోసా ఉంటుందని, అలాగే టిడిపి సభ్యత్వం తీసుకోవడం వల్ల వారి కుటుంబ సభ్యుల భవిష్యత్తుకు భరోసా ఉంటుందన్నారు. ప్రజలందరూ ఎప్పుడు ఎన్నికలు జరిగినా తెలుగుదేశం పార్టీకి ఓటు వేయాలని కోరుతూ, టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు పిలుపుమేరకు పార్టీ సభ్యత్వం తీసుకుని ప్రజలు స్వచ్ఛందంగా మద్దతు తెలపాలని కోరారు. అనంతరం టిడిపి నాయకులు మాట్లాడుతూ టిడిపి ఆవిర్భావం నుండి పార్టీకి కంచుకోట అయిన కుప్పం నియోజకవర్గ కేంద్రంలో కొత్తపేట 14, 15 వార్డుల పరిధిలో టిడిపికి ఆదరణ తక్కువగా ఉందేదన్నారు. అలాంటి ప్రాంతంలో సైతం నేడు చంద్రబాబు చేస్తున్న అభివృద్ధికి ఆకర్షితులైన దళిత సభ్యులు కుప్పం నియోజకవర్గ టిడిపి విస్తరణ విభాగ కమిటీ సభ్యులు కన్నన్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పార్టీ సభ్యత్వం తీసుకోవడం హర్షించదగ్గ విషయం అన్నారు. ప్రధానంగా స్థానిక వార్డు సభ్యునిగా ఓటమి ఎరుగని దళిత నాయకులు కుప్పుస్వామి సైతం టిడిపి సభ్యత్వం తీసుకోవడం ఇందుకు నిదర్శనం అన్నారు. అనంతరం కుప్పుస్వామి మాట్లాడుతూ తాను కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేతగా పార్టీ బలోపేతానికి ఎంతగానో కృషి చేశానని, ముఖ్యంగా దళితుల అభ్యున్నతికి పోరాటం చేయడం జరిగిందన్నారు. ఇందుకు ప్రతిఫలంగా ప్రజలు తనను ఆరు పర్యాయములు వార్డ్ సభ్యునిగా ఎన్నుకోవడం జరిగిందన్నారు. తన సుదీర్ఘ రాజకీయ అనుభవంలో కుప్పం నియోజకవర్గ అభివృద్ధికి టిడిపి అధినేత, కుప్పం ఎమ్మెల్యే చంద్రబాబు చేసిన కృషి మరువలేనన్నారు. ఆయన పరిపాలనకు ఆకర్షితులై తాను కాంగ్రెస్ పార్టీని కాదని మొదటిసారిగా టిడిపి సభ్యత్వం తీసుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక టిడిపి నాయకులు కృష్ణ, గోపి, మైకల్, మదన్, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

## అందరిలో నైపుణ్యత పెంచడమే మా లక్ష్యం

**- ఇంపాక్ట్ క్లబ్ ఇంటర్నేషనల్ సంస్థ అధ్యక్షురాలు తహ సున్నీసా బేగం**



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** విద్యార్థిని, విద్యార్థులు, పిల్లలు, యువత, నిరుద్యోగులు, మహిళలు, అందరికి లైఫ్ స్కిల్స్ పై ట్రైనింగ్ ఇచ్చి వారిలో నైపుణ్యత పెంచడమే ఇంపాక్ట్ క్లబ్ ఇంటర్నేషనల్ సంస్థ లక్ష్యం అని ఆ సంస్థ అధ్యక్షురాలు తహ సున్నీసా బేగం తెలిపారు. న్యూ బాలాజీ కాలనీలోని మేక్ మై బేబీ జీనియస్ స్కూల్ ఫంక్షన్ హాలులో ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ విస్డం క్లబ్ ఇంపాక్ట్, ఈగల్ క్లబ్ ఇన్స్టాలేషన్ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జెసిఐ సీనియర్ నేషనల్ ట్రైనర్ మనోహర్, గౌరవ అతిథులుగా టెంకాయల దామోదరం, జెసిఐ కృష్ణమూర్తి నేషనల్ ట్రైనర్ లు హాజరయ్యారు. జెసిఐ మనోహర్ మాట్లాడుతూ ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ చేసే సేవా కార్యక్రమాలను కొనియాడారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ తిరుపతి ఈగల్స్ క్లబ్ అధ్యక్షుడు చరణ్ కి శుభాకాంక్షలు తెలిపారు. దామోదరం మాట్లాడుతూ ఇంపాక్ట్ క్లబ్ చేస్తున్న కార్యక్రమాలు ప్రతి ఒక్కరికి ఎంతో ఉపయోగపడుతున్నాయని, ఎంతోమందికి లైఫ్ స్కిల్స్ ని నేర్పిస్తున్నారు అని తెలియజేశారు. ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ విస్డం క్లబ్ అధ్యక్షురాలు తహ సున్నిసా బేగం మాట్లాడుతూ అనునిత్యం ఇంపాక్ట్ ఫౌండేషన్ విజన్ కోసం పనిచేస్తామని, అలాగే సంస్థ బలోపేతం కోసం కృషి చేస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. ప్రతి ఒక్కరూ చదువుతోపాటు నైపుణ్యతను పెంచుకోవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. క్లబ్ నుండి విద్యార్థిని విద్యార్థుల కోసం యువత కోసం మహిళల కోసం పిల్లల కోసం మరిన్ని అనేక శిక్షణా కార్యక్రమాలు చేపడుతున్నామని, దీనితోపాటు తమ క్లబ్ పర్యావరణ పరిరక్షణ కోసం కూడా పనిచేస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఇంపాక్ట్ క్లబ్ ఇంటర్నేషనల్ నేషనల్ డైరెక్టర్ డాక్టర్ శ్రీధర్ విఠలంతో పాటు రీజనల్ అధ్యక్షులు రత్న శేఖర్, ఈగల్స్ క్లబ్ అధ్యక్షులు వైష్ణవ చరణ్, రీజనల్ సెక్రెటరీ నద్ది నారాయణ, నారీ సెల్ అధ్యక్షురాలు డాక్టర్ గిరిజ, రీజనల్ డైరెక్టర్ ముని లక్ష్మి యూనివర్సల్ క్లబ్ అధ్యక్షుడు ముఖేష్ ఇంపాక్ట్ సభ్యులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయురాలు వివరణతో
# విధులకు హాజరు కావాలి

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** పుత్తూరు మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (తమిళ్) పనిచేస్తున్న ఉపాధ్యాయురాలు కస్తూరి భాయ్ వివరణతో తక్షణమే విధులకు హాజరుకావాలని జిల్లా విద్యాశాఖ అధికారి కెవిఎన్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్ గా పనిచేస్తున్న ఈమె గత జూన్ 25వ తేదీ నుంచి ఇప్పటివరకు పాఠశాల విధులకు హాజరు కాలేదని పేర్కొన్నారు. పైన చెప్పిన విధంగా విధులకు హాజరుకానిచో వారిపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాల్సి వస్తుందని తెలియజేశారు. ఈ విషయంపై పుత్తూరు ఉప విద్యా శాఖ అధికారి డిఇఓకు నివేదికను సమర్పించినట్లు తెలిసింది.

## రాచ కండ్రిగలో
## ఇంకా పరిష్కారం కాని విద్యుత్ సమస్య

**- విద్యుత్ శాఖ నిర్లక్ష్య వైఖరితో తప్పని అవస్థలు**

**వరదయ్య పాలెం, మేజర్‌న్యూస్:** వరదయ్యపాలెం మండలం బత్తులవల్లం పంచాయతీ రాచకండ్రిగ (కేపీవీ పురం)లో కరెంట్ సమస్య విద్యుత్ అధికారుల నిర్లక్ష్యంతో నేటికీ పరిష్కారానికి నోచుకోలేదు . ఇటీవల కరెంట్ సమస్యపై గ్రామస్తులు తడ రోడ్డుపై బైఠాయించి రాస్తారోకో చేపట్టి అధికారులు తీరుపై నిరసన తెలుపుతూ ఆందోళన చేశారు. లో ఓల్టేజ్ వల్ల కరెంట్ సక్రమంగా సరఫరా కాక, ఫ్యాన్లు టీవీలు ఫ్రిజ్ లు కాలిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో విద్యుత్ శాఖ అధికారులు 63 కేవీ ట్రాన్స్ ఫార్మర్ ఏర్పాటు చేసేందుకు అధికారులు యత్నించగా గ్రామస్తులు అడ్డుకున్నారు. తమకి 100 కేవీ ట్రాన్స్ ఫార్మర్ ఏర్పాటు చేయాలని, పాత ట్రాన్స్ ఫార్మర్ లాగే అదే ట్రాన్స్ ఫార్మర్ ఏర్పాటు చేస్తే సమస్య యథాతథంగానే ఉంటుందని గ్రామస్తులు అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ దాన్ని తిప్పి పంపారు . తమ అవసరాలకు తగినట్టుగా సమస్య పరిష్కారానికి 100 కేవీ ట్రాన్స్ ఫార్మర్ ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు.



## సీఎం, ఎమ్మెల్యే చిత్రపటాలకు
# టీడీపీ నేత పాలాభిషేకం

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** స్థానిక వెదురుకుప్పం ప్రభుత్వ డిగ్రీ కళాశాల భవన నిర్మాణానికి రాష్ట్ర బడ్జెట్లో నిధులు మంజూరు చేపించడం పట్ల రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, గంగాధర నెల్లూరు శాసనసభ్యులు డాక్టర్ వి ఎం థామస్ ఫోటోలకు మంగళవారం తెలుగు తమ్ముళ్లు పాలాభిషేకం చేశారు. వైసీపీ ప్రభుత్వంలో కళాశాల మంజూరుకు మాత్రమే పరిమితమైపోయిందని, దీనిని గమనించిన ఎమ్మెల్యే థామస్ కళాశాల భవన నిర్మాణానికి నిధులు వెచ్చించాలని సీఎం దృష్టికి తీసుకెళ్లారు. దీంతో రాష్ట్ర ముఖ్యమంత్రి సోమవారం జరిగిన బడ్జెట్ సమావేశంలో డిగ్రీ కళాశాల భవన నిర్మాణానికి 17 కోట్ల 82 లక్షల 52, వేలు నిధులు మంజూరు చేయడంతో మంగళవారం మండలంలోని తెలుగు తమ్ముళ్లు సీఎం, ఎమ్మెల్యే చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. కళాశాల భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయించుకుని వచ్చిన ఎమ్మెల్యే థామస్ కు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు లోకనాథ్ రెడ్డి, క్లస్టర్ ఇంచార్జ్ మోహన్ మురళి, నియోజకవర్గ టిఎన్టియుసి ఉపాధ్యక్షుడు పోటుగారి గంగయ్య, గంటా వారి పల్లి సర్పంచ్ శ్రీనాథ్ రెడ్డి, రాష్ట్ర సాంస్కృతిక విభాగం ప్రధాన కార్యదర్శి ముని చంద్రారెడ్డి, పార్లమెంటు తెలుగు యువత ఉపాధ్యక్షుడు చంద్రబాబు రెడ్డి, యూనిట్ ఇంచార్జ్ సుధాకర్ రెడ్డి, పచ్చికాపలం క్లస్టర్ ఇంచార్జ్ చంగల్ రాయిరెడ్డి, నాయకులు వరప్రసాద్, మహేష్, రవి, బాబు రెడ్డి, గుణశేఖర్, తెలుగు తమ్ముళ్లు పాల్గొన్నారు.

# శ్రీ వేదగిరి లక్ష్మి నరసింహస్వామి వారి పవిత్రోత్సవం



**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా నెల్లూరు రూరల్ మండలం నరసింహకొండ పై వేంచేసియున్న శ్రీ వేదగిరి లక్ష్మి నరసింహస్వామి వారి దేవస్థానం నందు రెండవ రోజు మంగళవారం పవిత్రోత్సవ కార్యక్రమాలు వైఖానస ఆగమ విద్వాన్ డాక్టర్ పి.సత్యనారాయణ చార్యులు నేతృత్వంలో ఆలయ ప్రధాన అర్చకులు భాస్కరాచార్యులు వైధిక పర్యవేక్షణలో, ఆలయ కార్యనిర్వహణాధికారి వేమూరి గోపి ఆధ్వర్యంలో వేదపండితుల వేదమంత్రోచ్చారణల మధ్య వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా విష్వక్సేన పూజ, పుణ్యాహవచనం, పంచగవ్య ఆరాధన, రక్షాబంధన పూజ, శాల వాస్తు హెూమం, అకల్మష హెూమం, స్నపన తిరుమంజనం, అగ్నిప్రతిష్ఠ, కుంభఆవాహన, నివేదన, పవిత్ర వాస్తు, అధి వాసములు, ప్రధాన హెూమం, నిత్యహెూమం, నీరాజనం, తీర్ధ ప్రసాద వినియోగం కార్యక్రమాలు శాస్త్రోక్తంగా జరిగాయి. ఉభయకర్తలుగా నెల్లూరు వాస్తవ్యులు ఫెడోర సీ ఫుడ్స్ ప్రైవెట్ లిమిటెడ్ కాకాణి నరహరిరెడ్డి దంపతులు, కుటుంబ సభ్యులు వ్యవహరించగా పై పూజ కార్యక్రమాలలో ఆలయ కార్యనిర్వహణాధికారి వేమూరి గోపి దంపతులు, అర్చక సిబ్బంది, ఆలయ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

# ఆత్మకూరులో ముగిసిన రాష్ట్రస్థాయి నెట్‌గేమ్ పోటీలు






- విన్నర్స్‌గా ఉభయగోదావరి, విశాఖ జిల్లాలు
- ద్వితీయస్థానంలో విశాఖ, నెల్లూరు, ప.గోదావరి
- తృతీయస్థానంలో ఉభయగోదావరి, నెల్లూరు జిల్లాలు

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరులోని ప్రభుత్వ ఉన్నతపాఠశాల ఆవరణలో 3రోజుల క్రితం స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో 68వ రాష్ట్రస్థాయి నెట్‌గేమ్ టోర్నమెంట్స్ మంగళవారం ముగిశాయి. ఆదివారం సాయంత్రం స్థానిక ఎమ్మెల్యే, రాష్ట్ర దేవాదాయశాఖామంత్రి ఈ టోర్నమెంట్స్‌ను ప్రారంభించి రాష్ట్రంలోని 13 జిల్లాలనుండి నుండి పాల్గొన్న బాలికల, బాలురకు క్రీడాస్ఫూర్తి నింపిన విషయం తెల్సిందే. మంగళవారం వర్షంలో సైతం క్రీడాకారులు పోటీల్లో పాల్గొన్నారు. మంగళవారం సాయంత్రం ముగింపుసభ నిర్వహించగా మున్సిపల్ కౌన్సిలర్ సూరా భాస్కరరెడ్డి అతిధిగా పాల్గొని ప్రసంగించారు. పోటీల్లో గెలుపు, ఓటములు సహజమని, వాటిని స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. ప్రభుత్వం ఆటలు, క్రీడలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని, క్రీడాకారులు ఆసక్తిగా పోటీల్లో పాల్గొని వివిద స్థాయిల్లో రాణించాలని సూరా కోరారు. రాష్ట్రస్థాయి నెట్ గేమ్ పోటీల్లో అండర్-19 బాలుర విభాగంగా ప్రధమ స్థానం పశ్చిమ గోదావరి జిల్లా, ద్వితీయస్థానం విశాఖపట్టణం జిల్లా, తృతియస్థానం తూర్పుగోదావరి జిల్లా, బాలికల విభాగంలో ప్రధమస్థానం తూర్పు గోదావరి జిల్లా, ద్వితియస్థానం నెల్లూరు జిల్లా, తృతియస్థానం పశ్చిమగోదావరి జిల్లాలు సాధించాయి. అండర్17బాలుర విభాగంలో ప్రధమస్థానం విశాఖపట్టణం జిల్లా, ద్వితియస్థానం పశ్చిమగోదావరి జిల్లా, తృతియస్థానం నెల్లూరు జిల్లాలు సాధించాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయిని అనంతలక్ష్మి, డిప్యుటి విద్యాశాఖాధికారి కె.గోపాల్, గుంటూరు ఆర్‌ఐపీయు షేక్ మహబూబ్‌బాషా, టోరమ్రెంట్స్ ఆర్గనైజింగ్ సెక్రటరి, పిడి పి.తిరుపతయ్య, రాష్ట్ర పియిటి అసోసియేషన్ కార్యదర్శి ఎన్.ప్రభాకర్‌రెడ్డి, ఒలంపిక్‌అసోసియేషన్ కార్యదర్శి గురుప్రసాద్, స్కూల్‌గేమ్స్ కార్యదర్శి ఎన్.విజయ, పలువురు పిడిలు, కోచ్‌లు, అన్ని జిల్లాలనుండి వచ్చిన అండర్-19, అండర్-17 బాలబాలికలు తదితరులు పాల్గొన్నారు. ఈ పోటీల్లో 13జిల్లాల నుండి 39 టీమ్‌లకు చెందిన 546 మంది క్రీడాకారులు, 72మంది కోచ్‌లు, మేనేజర్లు తదితరులు పాల్గొన్నారు.

# జెట్టి నిర్మాణానికి చర్యలు : మత్స్యశాఖ జేడి నాగేశ్వరరావు



**విడవలూరు, మేజర్‌న్యూస్ :** మత్స్యకారులు తీసుకువచ్చే మత్స్య సంపదను తీరప్రాంతానికి చేర్చుకునే వెసులుబాటులో భాగంగా జట్టి నిర్మాణానికి చర్యలు తీసుకుంటున్నామని మత్స్యశాఖ జేడి నాగేశ్వరరావు తెలిపారు. మండలంలోని రామచంద్రపురం పంచాయతీ పాతూరు గ్రామ సమీపంలో ఉన్న తీర ప్రాంతాన్ని మత్స్యకార టిడిపి నాయకులు ఆవుల వాసుతో కలిసి జెట్టి నిర్మాణానికి అనువైన స్థలాన్ని మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మత్స్యకారులు జీవనోపాధి అయిన వేట ద్వారా వారు బోట్ల ద్వారా తీసుకువచ్చే మత్స్య సంపదను తీర ప్రాంతానికి సురక్షితంగా తీసుకువచ్చేందుకు జెట్టిని నిర్మిస్తున్నట్లు తెలిపారు. అయితే ఈ జెట్టి నిర్మాణం ఏ ప్రాంతంలో అనుకూలంగా ఉంటుందో అనే అంశంపై స్థానిక టిడిపి నాయకులతో కలిసి స్థల పరిశీలన చేపట్టామన్నారు. రెండు మూడు చోట్ల అనుకూలంగా ఉన్నాయని ఈ నివేదికను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. ఈ ప్రాంతంలో జెట్టిని నిర్మిస్తే మండలంలోని మత్స్యకారులందరికీ అనుకూలంగా మారుతుంది అని తెలిపారు. సముద్రంలో బోట్ల ద్వారా మత్స్య సంపదను తీసుకొచ్చే సమయంలో ఈ జెట్టిల సహకారంతో బోట్లను నిలుపుకొని మత్స్య సంపదను ఒడ్డుకు చేర్చుకునేందుకు అనుకూలంగా ఉంటుందని తెలిపారు. అనంతరం సముద్రంలో బోటులో ప్రయాణించి అనుకూల స్థలాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఏడి బాబు, ఎఫ్డిఓ శ్రీనివాసులు, సచివాలయ సిబ్బంది సహాన్, సాగర మిత్రాలు, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వాములకు అన్నదానం



**జలదంకి, మేజర్‌న్యూస్ :** అయ్యప్ప సేవ సమాజం జలదంకి ఆధ్వర్యంలో అయ్యప్ప స్వాములకు అన్నదానం చేశారు. మంగళవారం జలదంకి శ్రీ జానకి రామలింగేశ్వర స్వామి ఆలయంలో అయ్యప్ప గురు స్వాములుచే పూజల చేశారు. అనంతరం అన్నదాన ప్రసాదాలను స్వీకరించారు. అనంతరం మాల ధరించిన భక్తులచే గురుస్వామి అనిల్ స్వామి పూజలు చేయించారు. అయ్యప్ప మాల దరిద్రం భక్తులకు అన్నదానంలో పాల్గొని అన్నప్రస్థానం సేకరించి స్వామివారికి కృపకు పాత్రులైన్నారు.

## ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్‌గా సుజయ్ బాబు



**నెల్లూరు క్రైం, మేజర్‌న్యూస్ :** నెల్లూరు సిటీ జనసేన పార్టీ అధ్యక్షులు సుజయ్ బాబు ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్‌గా నియమితులయ్యారు. మంగళవారం ఆరు కార్పొరేషన్లకు డైరెక్టర్లను ప్రభుత్వం నియమించింది. ఈ క్రమంలో జనసేన పార్టీకి చెందిన నెల్లూరు నగర అధ్యక్షులు సుజయ్ బాబు ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్‌గా నియమించింది. దీంతో ఆయనను పలువురు అభినందించారు.

## అనిల్‌కు మాజీ సీఎం జగన్ పరామర్శ



**విడవలూరు, మేజర్‌న్యూస్ :** ఆప్కాబ్ మాజీ చైర్మన్ కొండూరు అనిల్ బాబును మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఫోన్ ద్వారా పరామర్శించారు. ఆప్కాబ్ మాజీ చైర్మన్ కొండూరు అనిల్‌బాబు తండ్రి కొండూరు గోవిందయ్య ఇటీవల మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఫోన్ ద్వారా అని పరామర్శించారు.

## జిల్లా వ్యాప్తంగా వర్షాలు



**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** ఉపరితల ఆవర్తనం ప్రభావంతో మంగళవారం తెల్ల వారు జామునుంచి నెల్లూరు జిల్లా వ్యాప్తంగా వర్షం మొదలైంది. ఉదయం ఓ మోస్తూరు వర్షం కురిసింది. జిల్లాలోని ఉదయగిరి, ఆత్మకురు, సంగం, బుచ్చి, కోవూరు, విడవల్లూరు, కావలి, కందుకూరు, రాపూరు, పొదలకూరు, సర్వేపల్లి, నెల్లూరు ప్రాంతాల్లో ఉదయం నుంచి వర్షం పడుతూనే ఉంది. మరో రెండు రోజులపాటు వర్షాలు కురుస్తాయని ఇప్పటికే వాతావరణ శాఖ ప్రకటించింది. ఈ వర్షం వల్ల మెట్రోపాంత రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ వర్ష ప్రభావం వల్ల చిరు చిరు వ్యాపారులకు ఇబ్బందికరంగా మారింది జిల్లా వ్యాప్తంగా వర్షాలు కురుస్తుండడంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

